విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

మంగళవారం 22 అక్టోబరు 2024 8 పేజీలు

డెంగీతో విద్యార్థిని మృతి

భోగోలులో విషాదం

విశాలాంధ్ర-లింగపాలెం: డెంగి వ్యాధితో భోగోలులో ఏడోతరగతి చదువుతున్న దాసరి అక్షయ మృతి చెందింది. ఈ సంఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. రెండు రోజులుగా జ్వరంతో బాధ పడుతున్న ఈమెకు స్థానికంగా వైద్యం చేయించారు. జ్వరం నయం కాకపోవటంతో ఏలూరు ఆసుపత్రికి

తీసుకెళ్లారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి వైద్యం చేస్తుండగా ఈ బాలిక మృతి చెందింది. భోగోలు ఐసిఎం ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న అక్షయ మృతి చెందటంతో సహచర విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. చదువులో, క్రీడల్లో ప్రథమ స్థానంలో ఉండే అక్షయ మృతి చెందటాన్ని ఉపాధ్యాయులు జీర్ణించుకోలేక పోతున్నారు. దాసరి ▶మిగతా 2లో..

శాంతి భద్రతల పరిరక్షణలో
పోలీసుల అవిశ్రాంత పోరాటం

- ఏలూరులో ఘనంగా అమరవీరుల దినోత్సవం
- నివాళులర్పించిన ఐజి, కలెక్టర్, జిల్లా జడ్జి, ఎస్పీ

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అవిశ్రాంత పోరాటం చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని ఏలూరు రేంజ్ ఐజి జీవీజి. అశోక్ కుమార్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాన్ని ఏలూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు రేంజ్ ఐజీ జీవిజి. అశోక్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు జిల్లా జడ్జి పురుషోత్తం, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి, జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు, డిఎస్పీ డి.శ్రావణ్ కుమార్, ఏఆర్ అదనపు ఎస్పీ ఎన్ఎస్ఎస్ శేఖర్, ఏఆర్ డిఎస్పీ శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద వారికి అధికారులు ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం పోలీసులు కవాతు నిర్వహించి గౌరవ వందనం ▶మిగతా 2లో..

పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివి

పోలీసు అమరవీరులకు నివాళులర్పించిన కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర - కాకినాడ : దేశ రక్షణ, సమాజ భద్రత కోసం సాయుధ దళాలు, పోలీసు సిబ్బంది అహర్నిశలు విధులు నిర్వహిస్తున్నారని, విధి నిర్వహణలో అశువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పేర్కొన్నారు. సోమవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కాకినాడ పాత జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద

జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పెద్దాపురం, జగ్గంపేట శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, అడిషనల్ ఎస్పీ ఎంజేవీ భాస్కర రావు, ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్ శ్రీనివాస రావు, తదితరులు పుష్పగుచ్ఛాలు ఉంచి అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ నిత్యం మనకు రక్షణ కల్పిస్తూ ప్రాణాలర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలను గుర్తు చేసుకోవ డం మనందరి బాధ్యత అన్నారు. విధి నిర్వహణలో అమరులైన వారి స్ఫూర్తితో ప్రతి పోలీసు అధికారి, ప్రతి పౌరుడు దేశం కోసం ▶మిగతా 2లో..

అక్రమార్కులకు వరంగా ఉచిత ఇసుక

విశాలాంధ్ర-కడియం : ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించేందుకు రైతులకు చెందిన రెండు ఎడ్ల బండ్లకు, ట్రాక్టర్లు పై ఉచితంగా ఇసుకను తవ్వుకుని వెళ్లే విధంగా ఉత్తర్వులు జారీ చేయడంతో అక్రమార్కుల పాలిట వరంగా మారింది. ఉచిత ఇసుక లబ్ధిదారులకు ఉచితంగా అందకపోగా ట్రాక్టర్ల వద్ద అధిక ధరలకు కొనుగోలు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. గత మూడు రోజులుగా బుర్రిలంక ర్యాంపు నుండి అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన వందలాది ట్రాక్టర్లపై సమయపాలన లేకుండా ఇసుకను తరలించుకు పోయి సొమ్ములు చేసుకుంటున్నారు. కొందరు ట్రాక్టర్ల యజమానులు రహస్య ప్రదేశాల్లో గుట్టలుగా పోసి లారీలతో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. దీనిపై ఆలమూరు పోలీస్ స్టేషన్‌లో ఓ కేసు కూడా నమోదైనట్లు సమాచారం. ఈ దోపిడీపై కలెక్టర్ స్పందించి బుర్రిలంక ఇసుక ర్యాంపును స్థానిక పోలీస్, రెవెన్యూ శాఖల సమక్షంలో అందుబాటులోకి తేవాలని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించండి

సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, బీకేఎంయూ డిమాండ్

విశాలాంధ్ర- ఏలూరు: రైతాంగ సమస్యలు పరిష్కరించాలంటూ సోమవారం ఏలూరు జిల్లా కలెక్టర్‌కు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిపిఐ నాయకులు వినతి పత్రాలు సమర్పించారు. ఏలూరు జిల్లా ముసునూరు మండలం, గుల్లపూడి, లోపూడి, చెక్కపల్లి లింగపాలెం మండలంలో కలరాయన గూడెం గ్రామాలకు చెందిన రైతులకు మొక్కజొన్న విత్తనాల కంపెనీల వారు నకిలీ విత్తనాలు ఇచ్చారని తెలిపారు. దీతో రైతులకు దిగుబడి రాక తీవ్ర నష్టాలకు గురయ్యారని ఏపీ రైతు సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, బికెఎంయు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వర రావు, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. మొక్కజొన్న

విత్తనాలు దిగుబడి రాకపోతే ఎకరాకు ఒక రకానికి రూ. 75వేలు మరో రకానికి రూ.80 వేలు నష్టపరిహారం చెల్లిస్తామని హైదరాబాద్ కు చెందిన సాయి భవ్య సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, త్రిమూర్తి సైన్స్ ప్రైవేట్ ప్రైవేట్ లిమిటెడ్, కర్ణాటక చెందిన హై వేజ్ సీడ్స్ కంపెనీల ఆర్గనైజర్స్ సీడ్స్‌ను సరఫరా చేశారని వారు కలెక్టర్ కు తెలిపారు. రైతులను మోసం చేసిన మొక్కజొన్న సీడ్స్ కంపెనీల మీద ఆర్గనైజర్స్ పైన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ స్పందిస్తూ రైతుల్ని మోసం చేసిన మొక్కజొన్న సీడ్స్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్‌కు ఆదేశించారు. మొక్కజొన్న సీడ్స్ కంపెనీలు, ఆర్గనైజర్లపై చర్యలు తీసుకోవాలని నాయకులు జిల్లా ఎస్.పి.ని కలిసి వినతిపత్రం ఇచ్చారు. కలెక్టర్‌ను, ఎస్పీని కలిసిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జేవి రమణ రాజు, బి.కె.ఎం.యు. జిల్లా ఉపాధ్యక్షులు గోలిమే బాల యేసు, రైతు సంఘం నాయకులు వరప్రసాదరావు, ఆనంద్, తదితరులు ఉన్నారు.

మంచినీటి ప్రాజెక్టు నుంచి పసర నీరు 8లో

ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత పటిష్టం 8లో

కొనసాగుతున్న పారిశుద్ధ్య కార్మికుల నిరసన

విశాలాంధ్ర -చింతలపూడి : ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల నిరసన రెండో రోజుకు చేరుకుంది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తోర్లపాటి బాబు ది మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఏఐటీయూసీ అనుబంధం చింతలపూడి శాఖ అధ్యక్షురాలు తుర్లపాటి మరియమ్మ, తిరుమల శెట్టి రాము, కూరపాటి నాగరాజు, కోడిగంటి శ్రీనివాసరాజు, పింగుల రాజకుమారి, మానేపల్లి సుజాత, గొర్రె దేవమణి, బుద్ధవరపు వెంకటరావు, ఇసుకలోటి వాణి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు నెలల పెండింగ్ జీతాలు పెండింగ్ పీఎఫ్ ఈఎస్ఐ లను విడుదల చేయాలని కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి పర్మినెంట్ చేయాలని ఒక గంట సేపు నిరసన తెలిపి నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.

సమస్యల పరిష్కారంపై అధికారులు చొరవ చూపాలి

విశాలాంధ్ర- పెదపాడు: గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న ప్రజల సమస్యలను మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా త్వరితగతిన పరిష్కరించేలా ప్రభుత్వం రూపకల్పన చేసినట్లు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలకు ప్రభుత్వం తరపున పరిష్కారాన్ని పొందాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. సోమవారం పెదపాడు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో అమీలు జమ, తహసీల్దార్ కృష్ణ జ్యోతి,టీడీపీ నాయకులు లావేటి శ్రీనివాసరావు, గుత్త అనిల్, మోరు శ్రావణి, మోరు దశరథ్,బొమ్మి ప్రభాకరరావు, కొత్తూరు చిన్నబాబు సహా పలువురు మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నిరోధించాలి

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం : బాల్య వివాహ నిరోధంపై మండల స్థాయి కమిటీ సమావేశం మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ కార్యక్ర మంలో బాల్య వివాహ నిరోధంపై మున్సిపల్ కార్యాలయ సిబ్బందితో ఐసిడిఎస్ సూపర్వైజర్స్, అంగన్వాడి కార్యకర్తలతో బాల్య వివాహ నిరోధంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది ఐసిడిఎస్ సూపర్వైజర్స్ సిహెచ్ దుర్గ భవాని, కె. విశాలాక్షి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

TADEPALLIGUDEM MUNICIPALITY

E-PROCUREMENT TENDER NOTICE

Roc.No.2422/E1/2023-24 Dated : 21-10-2024

Sl No.	Name of the Work	Name of the Grant	Estimate Value (Rs in Lakhs)	Bid Downloading Start Date	Last Date for Receipt of Bids
1.	Supply of Hire Vehicle's to Commissioner & Special Officer works-02 Nos 02	General Funds & Grant	4.80	22-10-2024	28-10-2024

Full details can be had from the Municipal Engineering Department during working hours or visit Web site **https://tender.apeprocurement.gov.in.**

Sd/- Commissioner,
Tadepalligudem Municipality

డీఎస్సీకి ఉచిత శిక్షణ దరఖాస్తు గడువు పెంపు

విశాలాంధ్ర-భీమవరం: జిల్లాలో ప్రతిభావంతులైన పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ శిక్షణను ఇచ్చేందుకు చర్యలు చేపట్టిందని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె. శోభారాణి తెలిపారు. ఈనెల 21 తేదీనుండి 25వతేదీ వరకు దరఖాస్తు గడువు పొడిగించినట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఝఱఝఱఎఞ్రబఎఙ.ఝఞ్ఞ.గ్రశీజ.అఆ వెబ్ సైట్లో దరఖాస్తు చేసుకోవాలని, కోచింగ్ ఎంపిక కోసం ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్టు నిర్వహించనున్నట్లు శోభారాణి తెలిపారు.

వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు జిల్లాస్థాయిలో వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహిస్తున్నామని, నిర్వాహకులు రంగసాయి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసులు - వారి త్యాగాలు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాల అనే అంశంపై పోటీలు జరుగుతాయని ఆయన అన్నారు . ఆసక్తి గలవారు సంస్కార్ స్కూల్ ఫోన్ నెంబర్ 99123 22209, సర్ సివి రామన్ స్కూల్ 96400 88449 లకు సంప్రదించాలని, పోటీలలో గెలుపొందిన వారికి ఈనెల 30న పోలీస్ శాఖ సహకారంతో ప్రశంసా పత్రాలను బహుమతులను అందజేస్తామని ఆయన తెలిపారు.

త్యాగాలు మరువలేనివి

(1వ పేజీ తరువాయి)

తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ పట్టుదల, ఓర్పు, సహనం, సాహసం, త్యాగాలకు మారుపేరుగా పోలీస్ దళాలు నిలుస్తున్నాయన్నారు. 2023, సెప్టెంబర్ 1 నుంచి 2024, ఆగస్టు 31 వరకు దేశంలో 216 మంది, రాష్ట్రంలో ఇద్దరు విధి నిర్వహణలో అశువులు బాసారని వారి త్యాగాలు మరువలేనివని ఎస్పీ విక్రాంత్ పాటిల్ పేర్కొన్నారు. పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప మాట్లాడుతూ దేశం కోసం సరిహద్దుల్లోనే కాకుండా దేశం లోపల కూడా సాయుధ బలగాలు, పోలీసులు సేవలందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ, పెద్దాపురం డీఎస్పీలు రఘువీర్ విష్ణు, కె. శ్రీహరిరాజు ఇతర పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవిశ్రాంత పోరాటం

(1వ పేజీ తరువాయి)

సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఐజి అశోక్ మాట్లాడుతూ దేశంలో నెలకొన్న ఉగ్రవాదం, తీవ్రవాదం, మతతత్వ శక్తులు, అసాంఘిక శక్తుల బారి నుంచి ప్రజలను కాపాడడంలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పోలీ సులు సేవలందిస్తున్నారన్నారు. రోజు రోజుకు పోలీస్ శాఖ విధులు సవాలుగా మారుతుందని, కేసులు దర్యాప్తులో ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసులు ఎనలేని సేవలు చేస్తూ ప్రాణ త్యాగాలు చేస్తున్నారన్నారు. పోలీసుల విధులలో ప్రజలను భాగస్వామ్యం చేయడానికి అవగాహన సదస్సులు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, రక్తదాన శిబిరాలు ఈ నెల 30వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ దేశభద్రత ప్రజారక్షణకై పోలీసుల సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని, నిత్య స్ఫూర్తిదాయకమని అన్నారు. జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ దేశ రక్షణలో సైన్యం పాత్ర ఎంతో కీలకమైందని నేడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామంటే పోలీసులు తమ విధులను సమర్ధవంతంగా శక్తివంచన లేకుండా నిర్వహించడం వల్లేనని స్పష్టం చేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్త కుమార్ మాట్లాడుతూ పోలీసులు ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటూ తమ విధులను నిర్వర్తిస్తున్నారన్నారు. జిల్లా ఎస్పీ శివ కిషోర్ మాట్లాడుతూ పోలీసు శాఖలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబ సభ్యులను కంటికి రెప్పలా కాపాడుతామని వారి యోగ క్షేమాలు ఎప్పటికప్పుడు తెలుసుకొని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. గతంలో భీమా మొత్తాన్ని 70 లక్షలు ఉండగా నేడు కోటి రూపాయల వరకు దానిని పెంచామన్నారు. దేశం మొత్తం మీద అమరవీరులైన 216 మంది పేర్లను జిల్లా అదనపు ఎస్పి ఎన్.సూర్య చంద్రరావు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి, ఏఆర్ అదనపు ఎస్పి ఎన్ఎస్ఎస్.శేఖర్, ఎస్పి సిబి మల్లేశ్వర రావు, ఏలూరు వన్ టౌన్ సిఐ సత్యనారాయణ, ఏలూరు టూ టౌన్ సిఐ వైవి.రమణ, ఏలూరు త్రీ టౌన్ సిఐ కోటేశ్వరరావు, డిసిఆర్బీ సిఐ విజయ్ కుమార్, ఏఆర్ ఆర్ఐ పవన్ కుమార్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థిని మృతి

(1వ పేజీ తరువాయి)

కాంతారావు, ప్రశాంతి దంపతులు కూలి పని చేసుకుని జీవిస్తుంటారు. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. తమ పిల్లల్ని పెద్ద చదువులు చదివించాలని వీరు కన్న కలలు ఆవిరయ్యాయి.

అక్షయ మృతికి సంతాపంగా పాఠశాలకు సెలవు ప్రకటించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు రామ్మోహనరావు, పాఠశాల ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు రామారావు,రవీంద్ర జిల్లా ఉప విద్యాశాఖ అధికారి సవ్య, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సున్నా దావీదు సంతాపం తెలిపారు. భోగోలులో డెంగ్యూ వ్యాధితో బాలిక మృతి చెందడంతో ధర్మాజీగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ప్రీతి అప్ప మత్తమయ్యారు. గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జ్వరాలపై సర్వే చేయిస్తున్నారు.

సంతాపం తెలిపిన నాయకులు : అక్షయ మృతికి సర్పంచి తాడేపల్లి శాంతారావు, కార్మిక శాఖ మాజీ వైస్ చైర్మన్ దెయ్యాల నవీన్ బాబు, లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సొంగా సందీప్ తదితరులు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు: మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం విశేష కృషిచేస్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఉద్ఘాటించారు. మహిళలంతా స్వశక్తితో ఎదిగి జీవనోపాధి పొందాలని ఆకాంక్షించారు. ఏలూరు కార్పొరేషన్ కార్యాలయం వద్ద మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన వివిధ ఉత్పత్తుల స్టాల్స్ను ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టాల్స్లోని వివిధ ఉత్పత్తుల వివరాలను, వాటిని తయారు చేసేందుకు అయిన వ్యయాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే చంటి,, వారికి పలు సూచనలు చేశారు. అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రతిఒక్కరూ డ్వాక్రా ఉత్పత్తులను కొనుగోలు చేసి, డ్వాక్రా సభ్యులను ప్రోత్సహించి, వ్యాపారాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ డ్వాక్రా ఉత్పత్తులను ప్రజలందరూ ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిటి మిషన్ మేనేజర్ బి. రూస్విరాణి, కార్పొరేషన్ కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, జాల బాలాజీ, ఎస్సెమ్మార్ పెదబాబు, కార్పొరేషన్ పీవో కృష్ణమూర్తి, టిడిపి నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు, పలువురు కార్పొరేటర్లు, సీవోలు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-లింగపాలెం :అమ్మానాన్నలు లేని అనాథ లైన కొత్తపల్లిలోని ఇద్దరు పిల్లలకు రాష్ట్ర గౌడసంఘ నాయకుల ఆధ్వర్యంలో రూ.1.16 లక్షల ఆర్థిక సాయాన్ని అందించారు. చల్లారి గోవర్ధన్, లక్ష్మీ దంపతులు మృతి చెందారు. వీరికి ప్రదీప్ కుమార్, శరణ్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరికి ఈ సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా గౌడ్ సంఘ నాయకులు రామ్ గోపాల్ గౌడ్,రంగారావు గౌడ్,అశోక్ గౌడ్, రవిశంకర్ గౌడ్,పెంటయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు. వీరంతా కలిసి లింగపాలెంలో ఉన్న సర్దార్ పాపయ్య గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌడ సంఘ అభివృద్ధి కోసం తామంతా కలిసికట్టుగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా వీరు తెలిపారు.

పోలీస్ అమరవీరులకు వందనం

విశాలాంధ్ర - కుక్కునూరు: సమాజంలో శాంతి భద్రతలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసులకు వందన మని కుక్కునూరు ఎస్సై రామకృష్ణ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో పోలీసు అమరుల సంస్మరణ సభను నిర్వహించారు. విధిలో అసువులుబాసిన అమరులకు కొద్దిసేపు మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ అన్ని శాఖల్లో పోలీసు శాఖ ఎంతో ప్రతిష్టాత్మకం అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగేశ్వరరావు, సురేష్ కుమార్, రామకృష్ణ, మణికంఠ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి హుండీల ఆదాయం 3.3కోట్లు

విశాలాంధ్ర - ద్వారకాతిరుమల : ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి హుండీల ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి యస్.వి.యస్.యన్. మూర్తి తెలిపిన వివరాలు ప్రకారం గడచిన 33రోజులకు నగదు రూపేణా రూ.3,03,89,678/లు, బంగారం 597గ్రాములు, వెండి 8కేజీల 244గ్రాములు లభించాయన్నారు. వీటితోపాటు పలు విదేశీ కరెన్సీ లభించిందన్నారు. లెక్కింపులో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ మండల కార్యదర్శిగా బాలయేసు

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల : సీపీఐ మండల కార్యదర్శిగా గొలిమే బాలయేసు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ద్వారకాతిరుమల యుటిఎఫ్ కళ్యాణ మండపంలో సీపీఐ కార్యకర్తల సమావేశం జరిగింది. ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ద్వారకాతిరుమల మండల కార్యదర్శిగా గొలిమే బాలయేసు, సహాయ కార్యదర్శిగా మాండ్రు బాలరాజు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా గంజిపెద్దిరాజు, గంజినాగలక్ష్మీ, ముంగమూరి జ్ఞానేసు, పాకనాటి ప్రభావతి, మండ్రు రవి, ఎడ్లపల్లి రమేష్, రేవూరి రామకృష్ణ, డొక్కా వెంకటేష్, తానిగడప రాజు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా బాలయేసు మాట్లాడుతూ తనమీద నమ్మకం ఉంచి తనకు అన్నివిధాలుగా సహకరించిన ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్యకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ నిబంధనలకు లోబడి రైతులు, కార్మికులు, ప్రజాసమస్యలపై కార్యవర్గసభ్యులను సమన్వయం చేసుకుని పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ కామవరపుకోట మండల కార్యదర్శి టీవీఎస్ రాజు, ఏలూరుజిల్లా కార్యవర్గ సభ్యులు జేవీ.రమణరాజు రాష్ట్ర కార్యనిర్వాహణాదికారి కళింగ లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి : కలెక్టర్ నాగరాణి

విశాలాంధ్ర-భీమవరం: అర్జీదారులు విన్నవించే సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యమైన పరిష్కారాన్ని వేగవంతంగా అందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) హాలులో కలెక్టర్ చదలవాడ నాగరాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్దీత గడువులోగా తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డి ఆర్ ఓ జె. ఉదయ భాస్కరరావు, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి దోసి రెడ్డి, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పి డి డా. కె.సి హెచ్ అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించండి

అధికారులకు సూచించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసాపురం : సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అధికారులకు సూచించారు. సోమవారం ఆయన వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన శాఖాపరమైన సమస్యలను అడిగి తెలుసు కున్నారు. పెండింగ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సాధించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల పట్ల మర్యాదాపూర్వకంగా వ్యవహరించి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. ఈ సమావేశంలో నరసాపురం తహసీల్దార్ టి. రాజరాజేశ్వరి, ఎంపీడీవో రామకృష్ణంరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జీతాలు బకాయిలు చెల్లించాలని రెండోరోజు నిరసన

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: జీతాలు బకాయిలు తక్షణమే చెల్లించాలని కోరుతూ జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ పారిశుధ్య కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రెండో రోజు సోమవారం ఏరియా హాస్పిటల్ ఎదుట నిరసన తెలిపారు. ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఐదు నెలల నుండి జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, పెండింగ్‌లో ఉన్న బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, కోసం జీతంలో డబ్బులు కట్ చేసుకుంటూ వాటిని కార్మికుల పిఎఫ్ ఖాతాలకు జమ చేయడం లేదని సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐదు నెలలుగా కార్మికుల వేతనాలు ఇవ్వకపోవడం వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఒకవైపు నిత్యావసరాల వస్తువుల ధరలు పెరిగి కార్మికుల ఇబ్బందులకు గురవుతుంటే కాంట్రాక్టర్ వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని, ఈ పరిస్థితుల్లో కార్మికులు ఎలా జీవనం కొనసాగిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఆసుపత్రి పారిశుధ్య కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తోట దయామణి, అల్లాడి జ్యోత్స్న, గంగుల మేరీ,చంద్రకళ, ప్రభావతి, శ్రీను, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాన్ని తొలగించాలంటూ కలెక్టర్‌కు వినతి

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం దళితవాడ సమీపంలో మద్యం దుకాణాన్ని పెట్టకుండా నిలిపివేయాలంటూ లింగపాలెం లోని దళితవాడకు చెందిన ప్రజలు కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేశారు. పెద్ద సంఖ్యలో లింగపాలెం నుంచి ఏలూరు కలెక్టర్ కార్యాలయానికి వీరు తరలివచ్చారు. ఆందోళన అనంతరం కలెక్టర్ వెట్రి సెల్వికి వినతి పత్రం అందించారు. కొత్త మద్యం విధానం అమల్లోకి వచ్చాక సిండికేట్‌దారులు లింగపాలెం దళితవాడ ముందు కొత్తగా దుకాణాన్ని పెట్టారని దీన్ని నిలిపివేయాలని ప్రారంభం నుంచే ఈ ప్రాంత వాసులు ఆందోళన చేస్తున్నారు.దీనిపై ఎక్సైజ్ శాఖ అధికారులు వచ్చి విచారణ చేసి దుకాణాన్ని మూసివేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఈ ఆదేశాలను పాటించకుండా మద్యం అమ్మకాలు సాగించటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో రెండు దళితవాడలు ఉన్నాయని, రెండు చర్చిలు, ప్రభుత్వ కార్యాలయాల సముదాయం ఉందని ఇక్కడ మద్యం దుకాణం ఉండటం వల్ల అసాంఘిక కార్యక్రమాలు జరుగుతాయంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. లింగపాలెం సర్పంచ్ హేమలత ఆధ్వర్యంలో పలువురు కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. మరికొందరు దళితవాడకు చెందిన ప్రజలు లింగపాలెంలో తహసిల్దార్ నజీమ్‌కు మద్యం దుకాణాన్ని తీసివేయాలంటూ వినతి పత్రం ఇచ్చారు. మద్యం దుకాణాన్ని తొలగించే వరకు ఉద్యమాన్ని ఆపమని పెద్ద సంఖ్యలో మహిళలు హెచ్చరిస్తున్నారు.

సమ్మెను ఉధృతం చేస్తాం – ఏఐటీయూసీ

విశాలాంధ్ర -భీమవరం: క్లాప్ డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లను సానుభూతితో పరిష్కరించాలని, ఇప్పటికే డ్రైవర్స్ రోడ్డెక్కి పక్షం రోజులు దాటిందని ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు విజ్ఞప్తి చేశారు. తమ అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత పదిహేను రోజులుగా విధులు బహిష్కరించి ఆందోళన చేస్తున్న క్లాప్ డ్రైవర్స్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డిని కలిసారు. ఈ సందర్భంగా చెల్లబోయిన మాట్లాడుతూ గత మూడు నెలల నుండి క్లాప్ డ్రైవర్లకు జీతాలు ఇవ్వడం లేదని, పి.ఎఫ్, ఇఎస్ఐ కల్పించాలని, కనీస వేతనం రూ.18.500 ఇవ్వాలని, క్లీన్ అండ్ గ్రీన్ వాహనాల మరమ్మతులను ప్రభుత్వం భరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ క్లాప్ ఏజెన్సీ ప్రతినిధులతో మాట్లాడామని వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. కాంట్రాక్టు ఏజెన్సీకి ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నామని మున్సిపాలిటీ నుంచి ఎటువంటి పెండింగ్ లేదని వివరించారు.

ప్రజారోగ్యం దృష్టిలో పెట్టుకొని విధుల్లో హాజరుకావాలని సూచించారు. కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు రాజు, కార్యదర్శి శివ ఆర్.రమణ, దైవ రాజు, బి.శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

32 గంటల దీక్షలను జయప్రదం చేయండి

జిల్లాలోని రోడ్లు దుస్థితిని నిరసిస్తూ వాటిని వెంటనే నిర్మించాలని డిమాండ్ చేస్తూ మంగళ, బుధవారాల్లో భీమవరం ప్రకాశంచౌక్ సెంటర్ లో సిపిఐ ఆధ్వర్యంలో జరిగే నిరసన దీక్షలను జయప్రదం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు విజ్ఞప్తి చేశారు.

సిఎస్ఆర్ నిధులు విడుదల చేసి ఏపీని ఆదుకోండి

పెట్రోలియం కార్యదర్శి పంకజ్ జైన్‌కు ఏలూరు ఎంపీ విజ్ఞప్తి

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: రాష్ట్ర విభజన అనంతర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఏపీకి ప్రత్యేకంగా సిఎస్ఆర్ నిధులు విడుదల చేసి ఆదుకోవాలని పెట్రోలియం కార్యదర్శి పంకజ్ జైన్ కు ఏలూరు ఎంపీ, ఇంధనం, సహజ వాయువు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో సోమవారం పెట్రోలియం కార్యదర్శిని కలిసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వినతిపత్రం అందజేసి, పరిస్థితిని వివరించారు. ఏపీలో ఇంధనం మరియు సహజ వాయువు శాఖ పరిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమస్యలను సావధానంగా విన్న పంకజ్ జైన్ సానుకూలంగా స్పందించారు. నిధులు విడుదల చేయడంతో పాటు ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని పంకజ్ జైన్ హామీ ఇచ్చినట్లు ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు.

డాక్టర్ చిగురుపాటికి డాక్టరేట్

విశాలాంధ్ర -భీమవరం: ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కాలేజీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ చిగురుపాటి రవి స్వరూప్‌కు తమిళనాడు లోని చిదంబరంలోని అన్నామలై యూనివర్శిటీలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం నుండి పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం యాజమాన్యం తరపున కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ డాక్టర్ రవి స్వరూప్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి స్వరూప్ మాట్లాడుతూ "హైబ్రిడ్ ఆప్టిమైజ్డ్ న్యూరల్ నెట్‌వర్క్‌ని ఉపయోగించి ఇన్నోవేటివ్ అడ్వర్సేరియల్ నెట్‌వర్క్ అవుట్ లియర్ ప్రిడిక్షన్, సీక్వెన్షియల్ డేటా అనలిసిస్ రూపకల్పన మరియు అభివృద్ధి" అనే థీసిస్‌పై డాక్టర్. కె. రాజా పర్యవేక్షణలో తను చేసిన పరిశోధనకు అన్నమలై యూనివర్సిటీ పిహెచ్‌డిని ప్రకటించిందన్నారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి. మురళీకృష్ణం రాజు, డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతిరాజు, డీన్ అకడమిక్స్ డాక్టర్ వి.చంద్రశేఖర్, కంప్యూటర్ సైన్ ఇంజినీరింగ్ హెడ్ డాక్టర్ బి హెచ్ వి ఎస్ రామకృష్ణమ్మ రాజు తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం డిప్యూటీ తహసీల్దారుగా సత్యనారాయణ

విశాలాంధ్ర-నరసాపురం : నరసాపురం సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ గా అయితం వీర వెంకట సత్యనారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదే కార్యాలయంలో గతంలో ఆయన రెవిన్యూ ఇన్స్పెక్టర్‌గా పనిచేశారు. ఇక్కడ నుంచి బదిలీపై వెళ్లిన ఆయన పలు మండలాల్లో పనిచేసి ప్రజలకు విశిష్ట సేవలు అందించారు. నర్సాపురంతో బాటు యలమంచిలి మండలం సివిల్ సప్లై అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖా పరంగా మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు. మండల చౌకడిపో డీలర్లు మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి అభినందనలు తెలిపారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

విశాలాంధ్ర - కలిదిండి: శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేని సీఐ వి. రవికుమార్ తెలిపారు.

సోమవారం మండలం లోని మూలలంక గ్రామంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కర్రి మనోజ్ కుమార్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేహౌండ్స్ విభాగానికి చెందిన మనోజ్ కుమార్ విధి నిర్వహణలో బలిమెలలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. కైకలూరు రూరల్ పరిధిలోని ఎస్సైలు, పోలీస్ సిబ్బంది హెల్మెట్లు ధరించి స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి సెంటర్ వరకు ర్యాలీగా చేసి సెంటర్లో మానవహారం నిర్వహించి ర్యాలీగా మూలలంక వెళ్లి మనోజ్ కుమార్ కు ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కలిదిండి, కైకలూరు రూరల్, మండ వల్లి ఎస్ఐ లు వెంకటేశ్వరరావు, రాంబాబు, రామచంద్రరావు, సర్పంచి మహదేవ విజయబాబు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరులకు నివాళులు

విశాలాంధ్ర-భీమడోలు: పోలీసు అమరవీరుల త్యాగాలు మరువ లేనివని భీమడోలు ఎస్ఐ వై.సుధాకర్ అన్నారు. సోమవారం పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీస్ వీరులకు నివాళులు అర్పిస్తూ

ఎస్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీవెంకటేశ్వర కళాశాల విద్యార్థులు, పోలీసులు గాంధీబొమ్మ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. అమరులైన పోలీసులకు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ భీమడోలు సిఐ విల్సన్ నేతృత్వంలో భీమడోలు పోలీస్ స్టేషన్ వద్ద పోలీస్ అమరవీరుల వారోత్సవాలు నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం శాంతిర్యాలీ, మానవ హారం స్థానిక విద్యార్థులు, గ్రామస్థుల భాగస్వామ్యంతో నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర కళాశాల విద్యార్థులు, సిబ్బంది, శ్రీవెంకటేశ్వర ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

పిల్లలకు పోలీసు విధివిధానాలపై అవగాహన

విశాలాంధ్ర- టి.నరసాపురం: పిల్లలు పోలీసు విధివిధానాలపై అవగాహన కలిగి

వుండాలని కేతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంవి అప్పారావు తెలిపారు.స్థానిక పాఠశాలలో మాండలెజ్ కంపెనీ,ఆఫ్రో సంస్థల ఆధ్వర్యంలో పిల్లలకు పోలీసు విధివిధానాలపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అప్పారావు మాట్లాడుతూ సమాజంలో శాంతి, సామరస్యాలను కాపాడుతూ చట్టాన్ని పాటించని వ్యక్తులను అరెస్టు చేసే అధికారం పోలీసులకు వుంటుందని తెలిపారు. లైంగిక, మానసిక వేధింపులు, బాల్య వివాహాలు వంటి సమస్యలపై పోలీసులను ఆశ్రయించవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ, టి.నరసాపురం మండల ఆఫ్రో కో ఆర్డినేటర్ లక్కపాము అశోక్, మహిళా పోలీసు పి రాధమ్మ, ఎఎన్ఎం ఏసుమరియ, ఆశా వర్కర్ విజయ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి ఎస్ఐగా వీరభద్రరావు

విశాలాంధ్ర - ముదినేపల్లి : ముదినేపల్లి ఎస్సై గా వీరభద్రరావు ముదినేపల్లి పోలీస్ స్టేషన్ లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ముదినేపల్లి ఎస్సై గా బాధ్యతలు నిర్వహించిన డి.వెంకట్ కుమార్ బదిలీపై కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. కాళ్ల ఎస్ఐ గా పనిచేసిన వీరభద్రరావు ముదినేపల్లి బదిలీపై వచ్చారు. ఎస్సై ను స్టేషన్ సిబ్బంది సచివాలయ మహిళా పోలీసులు పలువురు నాయకులు అభినందించారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్: తాడేపల్లిగూడెం మండలంలో గ్రామీణ భవన నిర్మాణ సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవాలని తాడేపల్లిగూడెం ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి మండలపర్తి హరీష్ అన్నారు. మాధవరం గ్రామం గణపతి సెంటర్లో గోదావరి గ్రామీణ భవన నిర్మాణ కార్మిక సంఘం తాడేపల్లిగూడెం మండల సమితి సమావేశం నూతన అధ్యక్షుడు గంధం సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇసుక సామాన్య ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా యాప్ రూపొందించాలని ఇప్పటివరకు విధివిధానాలు సరిగ్గా లేకపోవడం వల్ల కార్మికులు పని లేక తీవ్ర దుర్భిక్ష పరిస్థితి ఎదుర్కొంటున్నారని విమర్శించారు. సంఘం జిల్లా కార్యదర్శి పి. ఆదినారాయణ మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డును అమలు చేయాలని అన్నారు. పెండింగ్ క్లైములకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం

ఈ రంగాన్ని నిర్వీర్యం చేసిందని దానివల్ల కార్మికులు రోడ్డు పద్దారని విమర్శించారు. కార్మికుల పట్ల సానుకూలత లేకపోవడం వల్లే జగన్ ప్రభుత్వం ఓటమి చెందిందని అన్నారు. ఏఐటియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీ కే లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కార్మికులు సమిష్టి పని విధానం, సమిష్టి పోరాటాలు చేస్తే ఏ ప్రభుత్వమైనా సమస్యల పరిష్కారం చేయడానికి ముందుకు వస్తుందని అన్నారు. సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కోడే సాయి బాలాజీ, గోదావరి గ్రామీణ భవన నిర్మాణ కార్మిక సంఘం కోశాధికారి కంకిపాటి రాజు, సహాయ కార్యదర్శి నూకల సత్యనారాయణ, రుద్రా శ్రీనివాస్, ఇ. పోతురాజు, ఎల్. ఆంజనేయులు, జి. హనుమంతు, సిద్ది రెడ్డి సత్యనారాయణ, గంధం పోసిబాబు, సిలి నాగరాజు, పలివేల వెంకట్రావు, వివిధ గ్రామాల నుండి భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరాలు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత పశు వైద్య శిబిరాలలో సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. సోమవారం గణపవరం మండలం జల్లికొమ్మర గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభిం చారు. రైతులకు అందుతున్న వివిధ సేవలు వివరించారు. పాడి పశువుల ఆరోగ్యంతోబాటు అవి క్రమం తప్ప కుండా చూడి దాల్చినప్పుడు మాత్రమే రైతుకి ఆదాయం నిరంతరాయంగా లభిస్తుందని దానికి ఇటువంటి శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని వైద్యుల సలహాపై

తగిన చికిత్స చేయించుకోవడం ముఖ్యమన్నారు. శిబిరంలో 123 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ మురళీకృష్ణ గణపవరం పశు సమగ్రక అసిస్టెంట్ డైరెక్టర్ డిఎం నాయక్ గ్రామ సర్పంచ్ కూరెళ్ళ వెంకటరత్నం తోట శీను తహసిల్దార్ వై కె వి అప్పారావు ఎంపీడీవో జేబీ శ్రీలక్ష్మి, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహారం అందించండి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఏలూరు: నగరంలోని ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించి ప్రజల మన్ననలు చూరగొనాలని ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య చంటి పేర్కొన్నారు. సోమవారం నగరంలో వెంపరాజు రుచులు హోటల్ ను బడేటి చంటి ప్రారంభించారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ నగర ప్రజల మన్ననలు పొందేలా నాణ్యమైన, సమతుల్య ఆహారం అందించాలని కోరారు. వెంపరాజు రుచుల హోటల్ అధినేత ముదునూరి వంశీ వర్మ మాట్లాడుతూ తాము నగర ప్రజలకు ఎటువంటి కల్తీ లేని రుచులతో ఆహారం అందిస్తామన్నారు. ప్రజలకు అందు బాటులో ఉండే విధమైన ధరలలో విక్రయిస్తామని తెలిపారు. తమ వంటకాలలో ఎటువంటి రంగులు, రసాయనాలు కలపకుండా

ఇంటి రుచులుగా ఉండేలా తయారు చేయడం తమ ప్రత్యేకత అన్నారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ చోడే వెంకటరత్నం, టిడిపి ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్య క్షులు జాలా బాలాజీ, రెడ్డి నాగరాజు, నంబూరి నాగరాజు, నేతల రవి, ముదునూరి సుబ్బరాజు, ముదునూరి లింగరాజు, భీమవరం వెంబ రాజు, కలిదిండి సతీష్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

డిఎస్సి శిక్షణ నమోదుకు గడువు పొడిగింపు

విశాలాంధ్ర-ఏలూరు: ఐటీడీఏ, కె.ఆర్.పురం పరిధిలోని ఏజెన్సీ మండలాల్లోని మెగా డిఎస్సి కి సన్నద్ధమవుతున్న గిరిజన యువతి యువకులకు సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా ఇవ్వనున్న వసతితో కూడిన శిక్షణ నమోదు ప్రక్రియను ఈనెల 25 వరకు పొడిగించినట్లు జాయింట్ కలెక్టర్, ప్రాజెక్ట్ అధికారి, ఐటీడీఏ, కె.ఆర్.పురం పి.ధాత్రిరెడ్డి తెలిపారు. ఆసక్తి కలిగిన గిరిజన అభ్యర్థులు ఈ నెల 25 లోపు జ్ఞానభూమి పోర్టల్లో నమోదు చేసుకోవాలన్నారు.

CHANGE OF NAME

I, ANURADHA SUNKARA (Old Name), **W/o. SEETHALAM UGENDRA SURYA PRASAD,** resident of D.No.7-25-20/1, Road No.1, Mahalakshmi Nagar, Tadepalligudem, West Godavari, A.P. I have Changed my name as **SEETHALAM LAKSHMI ANURADHA** (New Name), **W/o. SEETHALAM UGENDRA SURYA PRASAD,** Henceafter my name is Known as **SEETHALAM LAKSHMI ANURADHA** (New Name), **W/o. SEETHALAM UGENDRA SURYA PRASAD,** for all purposes.

టెట్ పరీక్ష ప్రశాంతం : డీఈవో

విశాలాంధ్ర -ఏలూరు: ఏలూరులో సోమవారం ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్ -2024 ప్రశాంతంగా జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.అబ్రహం తెలిపారు. ఉదయం 9:30 నుంచి 12:00 వరకు జరిగిన పరీక్షకు 186 మందికి గాను 166 మంది హాజరయ్యారని తెలిపారు. 20 మంది హాజరు కాలేదని తెలిపారు. మధ్యాహ్నం రెండున్నర నుంచి ఐదు గంటల వరకు జరిగిన పరీక్షకు 96 మందికి గాను 71 మంది హాజరు కాగా 25 మంది గైర్హాజరయ్యారని ఆయన పేర్కొన్నారు.

పోలీసుల త్యాగాలు స్మరించుకుందాం

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఎస్సై నవీన్ కుమార్ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ఎంతో ధైర్యసాహసాలతో తమ ప్రాణాలను పణంగా పెట్టి చట్టాన్ని రక్షిస్తున్నారని అన్నారు. అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. వారు మన కోసం దేశం కోసం చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సుధాకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నానాజీ మృతికి సీపీఐ సంతాపం

విశాలాంధ్ర-పెనుగొండ: పెనుగొండ కన్స్యూమర్స్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, పెనుగొండ మాజీ శాసన సభ్యులు కూనపరెడ్డి వీర

రాఘవేంద్రరావు(చినబాబు) కుమారుడు కూనపరెడ్డి లక్ష్మయ్య నాయుడు (నానాజీ) మృతికి సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు సంతాపం వ్యక్తం చేశారు. నానాజీ స్వగృహంలో ఆయన పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.నానాజీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

విశాలాంధ్ర - గణపవరం: పోలీస్ అమర వీరుల త్యాగాలు వెలకట్టలేనివని గణపవరం ఎస్ఐ ఎ. మణికుమార్ అన్నారు. సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గణపవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులతో గణపవరం ఎస్ఐ వారి సిబ్బందితో అమర

వీరుల సంస్మరణ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ గణపవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి గణపవరం పోలీస్ దిమ్మ సెంటర్ వరకు సాగి మానవ హారంగా ఏర్పడి అమర వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో దేశాన్ని,ప్రజలను రక్షించడంలో ఎంతో మంది జవాన్లు,పోలీస్ లు అసువులు బాశారని అన్నారు.అర్ధరాత్రి సైతం ప్రజలకి ఏ ఆపద వచ్చినా అండగా నిలబడేది పోలీసులు అన్నారు.ఈ ర్యాలీలో డిగ్రీ కాలేజీ విద్యార్థులు గణపవరం పోలీస్ స్టేషన్ సిబ్బంది పుర ప్రముఖులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - పెదపూడి : పల్లె పండగ వారోత్సవాల్లో భాగంగా పెదపూడి మండలంలో రూ.3,49 కోట్ల వ్యయంతో సిసి రోడ్ల అభివృద్ధి పనులను చేపట్టనున్నట్టు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం పైన, వేండ్ర, సంపర,శహపురం, కైకవోలు, పెదపూడి, కరకుదురులో సిసి రోడ్ల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె నరేంద్ర రెడ్డి, ఇఓఆర్డి ఎంఎస్ఎన్ రెడ్డి, కూటమి నేతలు రావాడ నాగు తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

విశాలాంధ్ర - ఆలమూరు : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రమైన ఆలమూరులో ఏఎస్ఐ రమణారెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ఎంతోమంది పోలీసులు ప్రాణాలను త్యాగం చేసి అమరులయ్యారన్నారు. శాంతిభద్రతల పరిర క్షణలో తమ సిబ్బంది పాత్ర మరువలేనిదని చెప్పారు. అమరవీరుల ఆశయ సాధనకు పనిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పోలీసుసిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుక ర్యాంపు ప్రారంభం

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని జొన్నాడ ఇసుక ర్యాంపును సర్పంచ్ కట్టా శ్రీనివాస రావు, మాజీ ఉపసర్పంచ్ తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను), ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి) సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆజ్ఞల మేరకు మండల పరిధిలోని గ్రామాల్లో ఇల్లు నిర్మించుకునే వారు రవాణా ఖర్చులను భరిస్తూ ట్రాక్టర్లతో ఉచితంగా ఇసుకను తీసుకుని వెళ్ళవచ్చని తెలిపారు. నేటి నుండి కూటమి ప్రభుత్వం పారదర్శకంగా ట్రాక్టర్లతో ఉచిత ఇసుకను మండల ప్రజలకు అందిస్తున్నట్లు చెప్పారు.

నియోజకవర్గంలో రోడ్ల పండుగ

విశాలాంధ్ర - కాకినాడ : గత ఐదేళ్లుగా గ్రామ పంచాయతీలలో రోడ్లు, డ్రైయినులు అభివృద్ధి పనులు జరగలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలలకే పెద్ద ఎత్తున రోడ్లకు శంకుస్థాపనలు జరుగుతున్నాయని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేట లో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలలో మౌలిక వసతుల కల్పనకు గాను విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను గత ప్రభుత్వం దారి మళ్ళించిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో 15వ ఆర్థిక సంఘం నిధులతో బాటు ఉపాధి హామీ పథకం నిధులు విడుదలయ్యాయన్నారు. కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ కృషితో ఉపాధి హామీ పథకం కింద రూ.12 కోట్ల 63 లక్షలు విడుదల య్యాయని అన్నారు. ఈ పనులను రెండు నెలల్లో పూర్తి చేసి సంక్రాంతి పండుగ నాడు ప్రారంభించాలనేది ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్యమని ఆ దిశగా పనులు పూర్తి కావడానికి ఎమ్మెల్యే నానాజీ సంకల్పించారని అడబాల తెలిపారు.

ఎస్ఐగా వెంకటేశ్వరరావు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - పెరవలి : పెరవలి ఎస్ఐగా ఎం.వెంకటేశ్వరరావు సోమ వారం బాధ్యతలు స్వీకకరించారు. ఆయన పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నుండి బదిలీపై పెరవలి పోలీసు స్టేషన్‌కి వచ్చారు. ఇప్పటి వరకు పెరవలిలో ఎస్ఐగా పనిచేసిన అప్పారావు సస్పెండ్ కావడంతో వెంకటేశ్వరరావు బదిలీపై వచ్చారు.

జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలి

- జొన్నాడ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులపై ఎమ్మెల్యే సమీక్ష
- గుత్తేదారుల తీరుపై అసహనం

విశాలాంధ్ర - రావులపాలెం : కొత్తపేట నియోజకవర్గంలోని జొన్నాడ వద్ద నిర్మాణం చేపట్టిన ఫ్లై ఓవర్ పనులపై జాతీయ రహదారి అధికారులతో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమీక్ష నిర్వహించారు. ఫ్లై ఓవర్ వద్ద ఏర్పాటు చేసిన రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు చిలువూరి సతీష్ రాజు పాల్గొన్న ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు జాప్యం లేకుండా పూర్తి చేయాలని, ఈ నిర్మాణానికి ఇరు వైపులా రోడ్డు గోతులమయం అవ్వడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఫ్లై ఓవర్ నిర్మాణం జాప్యానికి కారణాలు తెలుసుకున్న ఆయన గుత్తేదారు సంస్థ పట్ల అసహనం వ్యక్తంచేశారు. అవసరమైతే యాజమాన్యంతో నేరుగా మాట్లాడతానని ఇచ్చిన సమయానికి వచ్చే మార్చి నాటికి పనులు మాత్రం పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం హైవే అధికారులతో కలసి రావులపాలెం మీదుగా టోల్ గేట్ వరకు రహదారిని పరిశీలించారు. రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా చేపట్టిన సర్వీస్ రోడ్డుకు ఆటంకాలు లేకుండా చూస్తామని ఆ రోడ్డును పూర్తి చేయాలని సూచించారు. రావులపాలెం బస్ స్టేషన్ వద్ద డ్రెనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే అరటి మార్కెట్ చిన్నపాటి వర్షానికి మునుగుతుందని సమస్యను పరి ష్కరించేందుకు డ్రెనేజీ ఏర్పాటు చేయాలని హైవే అధికారులను ఆదేశించారు. కక్ష సాధించే విధంగా కొంత మంది వ్యాపారుల దుకాణాల వద్ద బోర్డులను తొల గించడం తగదని హెచ్చరించారు. తరచూ విభేదాలకు నెలవుగా మారిన టోల్‌గేట్ సిబ్బంది తీరుపై అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ప్రతీ టోల్ గేట్ వద్ద ప్రోటోకాల్ వాహనాలకు ప్రత్యేక మార్గం ఉన్నట్టే ఇక్కడ కూడా ఏర్పాటు చేయాలని హైవే అధికారులకు సూచించారు.

రహదారులు నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం

విశాలాంధ్ర - జగ్గంపేట : ప్రజల్ని కన్న బిడ్డల్లా చూసుకునే ప్రభుత్వం రాష్ట్రంలో పాలన చేస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మండల కేంద్రమైన జగ్గంపేటలో సోమవారం పల్లె పండుగ, పంచాయతీ వారోత్స వాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని 3 కోట్ల 28 లక్షల 50 వేల రూపాయల సీసీ రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని రహదారులు నిర్మించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. జగ్గంపేట పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణానికి సుమారు రూ.13 కోట్ల అంచానాలు తయారు చేశామని, అవి శాంక్షన్ రావాల్సి ఉందన్నారు. నియోజకవర్గంలోని అభివృద్ధికి అధికారులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పిడి అడపా వెంకటలక్ష్మి, ఐసీడీఎస్ జగ్గంపేట ప్రోజెక్ట్ సిడిపిఓ పూర్ణిమ, పంచాయతీ రాజ్ డిఈ ఉమాశంకర్, తహసీల్దార్ జివిఆర్ రమేష్, ఎంపిడిఓ ఏవిఎస్ చంద్రశేఖర్, పంచాయితి రాజ్ ఏఈ నారాయణమూర్తి, ఎంపిపి అత్తులూరి నాగబాబు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, టీడీపీ నాయకులు ఎస్వీ ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, బచ్చల సుధీర్, జనసేన పార్టీ నాయకులు సూరంపాలెం బాలు, ఉలిసే ఐరాజు, మొగిలి గంగాధర్, ప్రజాప్రతినిధులు, తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలో విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర - అనపర్తి, పెదపూడి : అనపర్తి శ్రీ సాయి మాధవి డిగ్రీ కళాశాలలో జరిగిన విప్రో క్యాంపస్ ఇంటర్వ్యూలో ఉద్యోగాలకు ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తేతలి రామభద్రారెడ్డి తెలిపారు. సోమవారం ప్రిన్సిపల్ రామభద్రారెడ్డి మాట్లాడుతూ సాపిరెడ్డి పావని దుర్గ, తాడి ఉమాసిరి మహాలక్ష్మి, వేదాల రేణుక, వల్లూరి సంగీత, కర్రి సత్యవేణి బిజినెస్ ట్రైనీలుగా ఎంపికయ్యారని చెప్పారు. ఈ సందర్భంగా ఎంఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ మల్లిడి అనంత సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాబోయే కాలంలో ఇంకా అనేకమంది విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూలో ఉద్యోగాల సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఎంపికైన విద్యార్థులను సత్యభామ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ మల్లిడి మాధవిలత, శ్రీ సాయి మాధవి డిగ్రీ ప్రిన్సిపాల్ ఎన్ నవీన్ (మల్లంపూడి), ఎంఎస్ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ రెడ్డి, సత్యభామా స్కూల్ ప్రిన్సిపాల్ అమన్‌రషీద్ అభినందించారు.

పల్లె పండుగ వారోత్సవాలు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ, పెద్దాపురం నియోజకవర్గం, సామర్లకోట మండలం మాధవపట్నం గ్రామం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పెంకే వెంకటేష్ బాబు అధ్యక్షతన పెద్దాపురం నియోజకవర్గం శాసనసభ్యులు నిమ్మ కాయల చినరాజప్పా, జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్య క్షుడు తుమ్మల బాబు ఆధ్వర్యంలో పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు గ్రామాల్లో అన్ని సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని, పెద్దాపురం నియోజవర్గానికి రూ.20 కోట్ల నిధులు వెచ్చించారని, ఇంకా నిధులు తీసుకువస్తామని, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తయారు చేయుటకు, గ్రామాలను సస్యశ్యామలంగా ప్రతి పల్లెలో నివసించే ప్రజలకు అన్ని విధాల సదుపాయాలు, సౌకర్యాలు, కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చినరాజప్ప తెలిపారు.

అమరజీవుల త్యాగాలు వెలకట్టలేనివి డీఎస్పీ శ్రీహరిరాజు

విశాలాంధ్ర - పెద్దాపురం : సమాజంలో అమర జీవుల త్యాగాలు ఎనలేనివని పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు అన్నారు. అమర వీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన సంస్మరణ సభకు డిఎస్పీ శ్రీహరిరాజు, సీఐ టి క్రాంతికుమార్లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మౌనిక అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ పాత్ర కీలకమైనదని, సమాజం కోసం అమరజీవుల త్యాగాలు వెలకట్టలేనిదన్నారు. మున్సిపల్ సెంటర్, మెయిన్ రోడ్డు, వేముల వారి సెంటర్, వెంకటేశ్వర స్వామి గుడి వీధి, ధర్గా సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది సచివాయాల మహిళా పోలీసులు, ఆటో యూనియన్ వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి దాతల సహకారం అవసరం

విశాలాంధ్ర - పెద్దాపురం : గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యాభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని పెద్దాపురం తాళ్లూరి సత్రం అధ్యక్షులు డాక్టర్ తాళ్లూరి శేఖర్ అన్నారు. మండలంలోని తిమ్మాపురం ప్రభుత్వ పాఠశాలలో సుమారు రూ.1.50లక్షతో బోర్వెల్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం, యూటిఎఫ్ నాయకులు వర్మ అధ్యక్షతన జరిగిన బోర్వెల్ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు విద్యాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ప్రసాద్, సురేష్, కామేష్, ఉపాధ్యాయులు దత్తు, లక్ష్మి, లలితా, సీతారాంకుమార్, దుర్గాప్రసాద్, మహాలక్ష్మి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటిన్‌లో అన్నదానం

విశాలాంధ్ర - జగ్గంపేట : స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నిర్వహించి పేదలకు అన్నదానం చేస్తారు. గండేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి యిప్పర్ల సురేష్ సహాయంతో అన్న క్యాంటీన్‌లో భోజనాలు ఏర్పాటు చేయడంతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై ఆహారాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా దాతల సహకారంతో జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహ వద్ద ప్రతి సోమవారం అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి దూర ప్రాంతాల నుంచి వచ్చే పేదలకు ఉచితంగా భోజనం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అత్తులూరి నాగబాబు, జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, టిడిపి నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

పెయ్య దూడల ఉత్పత్తితో రైతులకు మేలు

విశాలాంధ్ర - అనపర్తి, పెదపూడి : పెయ్యి దూడల ఉత్పత్తితో పాడి రైతులకు ఎంతో ఉపయోగకరమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం పెదపూడి మండలం సంపరలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో పెయ్యి దూడల ఉత్పత్తి పథకం, ఉచిత గర్భ కోశ వ్యాధులు చికిత్స శిబిరం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల ఆప్తుడు చంద్రబాబు : ఎమ్మెల్యే బండారు

విశాలాంధ్ర కొత్తపేట : పేదలకు ఆప్తుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. వైద్యం ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న పలువురికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చెక్కులను అందజేశారు. నియోజకవర్గంలోని నియోజవర్గ నాలుగు మండలాల్లో పలువురు బాధితులకు 5,35,508 రూపాయలను బండారు పంపిణీ చేశారు. పేదలను ఆదుకోవడంలో, అండగా ఉండటంలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుంటారని సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల పట్టాభి రామయ్య, చిలువూరి సతీష్ రాజు, కాస సాగర్, రాచకొండ శ్రీనివాస్, మసభత్తుల ఆనందరావు, గుర్రాల నాగభూషణం, రెడ్డి శ్రీనివాస్ , కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిపై ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే దేవ



విశాలాంధ్ర - రాజోలు : రాజోలు ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వంద పడకల ఏరియా ఆసుపత్రిగా మారుతుంది. అందుకోసం రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ సోమవారం ఆసుపత్రి అదనపు అంతస్తుకు శంకు స్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి అవసరం ఎంతో ఉందని, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో తాను ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రత్యేక దృష్టి పెట్టనని అన్నారు. ఎన్‌సిసి వారి సహకారంతో ఆసుపత్రి అదనపు భవనం నిర్మించి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఏరియా ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసేందుకు కంకణం కట్టుకున్నానని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజీ వేమా, ముదునూరి చినబాబు, గుండుబోగుల పెద్ద కాపు, కేతా శ్రీనివాస్, సర్పంచ్ రేవు జ్యోతి, కూటమి నాయకులు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్జీలపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో(పీజీఆర్ఎస్) అందిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్ణీత గడువులోగా పరిష్కారించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్ భావన, డీఆర్వో డా డి తిప్పేనాయక్, జెడ్పీ సీఈవో వీవీవీఎస్ లక్ష్మణ రావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, సీపీవో పీ త్రినాథ్‌లతో కలిసి హాజరై, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశంచారు. వివిధ అంశాలకు చెందిన మొత్తం- 438 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివిధ శాఖలకు అందిన వినతులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేయాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - బిక్కవోలు, పెదపూడి : ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. సోమవారం పెదపూడి పిఎసిఎస్ లో రైతు సేవ కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు (ఖరీఫ్ సీజన్ 2024-25) కేంద్రాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ దినోత్సవం

విశాలాంధ్ర - రాజోలు : అమరవీరుల త్యాగాలు మరువలేనివని రాజోలు సీఐ నరేష్ కుమార్ అన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం విధి నిర్వహణలో అసువులు బాసి అమరులైన పోలీసులను గుర్తు చేసుకుంటూ సోమవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజోలు సర్కిల్ పోలీస్ స్టేషన్ నుండి స్టేట్ బ్యాంక్ వీధిలో ఉన్న కార్గిల్ యుద్ధవీరుడు సార్జెంట్ రవి ప్రసాద్ స్మారక స్తూపం వరకు ర్యాలీ చేపట్టి రవిప్రసాద్‌కు ఘన నివాళులు అర్పించారు. సత్తీస్గఢ్ రాష్ట్రంలో మావోయిస్టుల బాంబు దాడిలో అమరుడైన కోళ్ల వెంకన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వెంకన్న సోదరుడు కోళ్ల సత్యనారాయణను సత్కరించారు. సిఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ పోలీసు త్యాగాలను జాతి ఎప్పటికీ మరవదు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి ఎస్ఐలు రాజేష్ కుమార్, సురేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - దేవర పల్లి : దేవరపల్లి బాలదుర్గం ఆలయంలో దేవీ నవరాత్రుల ముగింపు సందర్భంగా సోమవారం భారీ అన్న సంబరాధన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేవీకే దుర్గారావు మాధవరం వెంకటేశ్వరావు, నారాయణ, విశ్వేశ్వరరావు, ఆలయ కమిటీ అధ్యక్షులు సత్యనారాయణ, కోశాధికారి దుర్గారావు, అప్పారావు, వెంకటేశ్వరరావు, శివయ్య, కామిశెట్టి మంగ మాత, సీత, జాజిమొగ్గల ప్రభాకర్ రావు, వెంకటకృష్ణ, రమ రౌతు అప్పారావు , జనసేన పార్టీ నాయకులు మాధవరం వెంకటేశ్వరావు, వైసిపి నేత డిగంగాధర్, గంగాధర్, నారాయణ, విశ్వేశ్వరరావు, మహిళా భక్తులు , ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

సారా బట్టి పై పోలీసుల దాడి

విశాలాంధ్ర - జగ్గంపేట, కిర్లంపూడి : మండలంలోని గెద్దనాపల్లిలో ఏలేరు కాలవ గట్టుకు అనుకుని రహస్యంగా నిర్వహిస్తున్న సారా బట్టిపై సోమవారం పోలీసులు దాడులు నిర్వహించారు. తమకు వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో దాడులు చేశామని ఎస్ఐ చెప్పారు. ఈ దాడుల్లో సుమారు 500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి, 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామన్నారు. సారా తయారీకి పాల్పడుతున్న గెద్ద నాపల్లి గ్రామానికి చెందిన వి శ్రీను అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి కోర్టు హాజరు పరచనునట్లు ఎస్ఐ చెప్పారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం గ్రామీణం : కార్తీకమాసాన్ని పురస్కరించుకొని పవిత్ర పంచారామ శైవ క్షేత్రలకు, శబరిమలకు వెళ్ళే భక్తులకు,అయ్యప్ప లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఏపీఎస్ ఆర్టీసీ)తిపి కబురు చెప్పింది. పంచారామ క్షేత్రాలు, శబరిమలకు ప్రత్యేక బస్సులు నడపనున్నారు. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ షేక్ షబ్నం ఆధ్వర్యంలో సోమవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తూర్పు గోదావరి జిల్లా డిపిటీవో కె.షర్మిల అశోక ఇందుకు సంబంధించి బ్రోచర్లను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా డిపిటీవో కె.షర్మిల అశోక మాట్లాడుతూ పంచారామ క్షేత్రాలు, శబరిమలకు వెళ్లేందుకు ఆర్టీసీ ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు సేవలను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్టీసీ డిపో మేనేజర్ షేక్ షబ్నం మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని రాజ

మండ్రి డిపో నుండి పంచారామ క్షేత్రాలు, శబరిమలకు ప్రత్యేక బస్సులు నడుపుచున్నామన్నారు. ఈ బస్సులు కార్తీకమాసంలో ప్రతి ఆదివారం సాయంత్రం 7 గంటలకు రాజమండ్రి నుండి బయలుదేరి అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట పుణ్యక్షేత్రాలను ఒకే రోజు కార్తీక సోమవారం నాడు సందర్శించుకుని సోమవారం రాత్రి 8 గంటలకు రాజమండ్రి కాంప్లెక్స్ కు తిరిగి చేరేవిధంగా రూట్ మ్యాప్ సిద్ధం చేశామన్నారు. దీనిలో భాగంగా నవంబర్ నెలలో 3,10,17,24 తేదీలతో పాటు డిసెంబర్ 1వ తేదీన ప్రత్యేక బుసులు బయలుదేరతాయని చెప్పారు. అలాగే ఎక్స్‌ప్రెస్ సర్వీస్ రూ. 850, అల్ట్రా డీలక్స్ రూ. 1040, సూపర్ లగ్జరీ రూ. 1090 రూపాయిలు చొప్పోన ధర నిర్ణయించినట్లు చెప్పారు. శబరిమలైకు సంబంధించి సూపర్ లగ్జరీ , అల్ట్రా డీలక్స్ బస్సులు నడుపుతున్నట్లు చెప్పారు. ఆన్లైన్‌లో, టికెట్ల ఏజెంట్ల వద్ద ముందుగా సీట్ల రిజర్వేషన్ చేయించుకోవాలని కోరారు. పూర్తి సమాచారం కోసం ఎంక్వయిరీ: 0883 2468625, రిజర్వేషన్: 9959225561, 95023 00189 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి డిపో మేనేజర్ షేక్ షబానా, అసిస్టెంట్ మేనేజర్ అజయ్,స్టేషన్ మేనేజర్, వివిధ శాఖల అధికారులు, ఇన్ చార్జీలు పాల్గొన్నారు.

కేఎస్ జవహర్‌ను కలిసిన రీసెర్చ్ ఆర్గనైజేషన్ సభ్యులు

విశాలాంధ్ర - కొవ్వూరు : మండల రిసోర్స్ ఆర్గనైజర్‌లను పునరుద్ధరించడంలో సహకారం అందించిన కేఎస్‌జవహర్‌కు మండల రిసోర్స్ ఆర్గనైజర్లు సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. కొవ్వూరులోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛిమిచ్చి శాలువతో సత్కరించారు. గత ప్రభుత్వం నిలిపేసిన మండల రిసోర్స్ పర్సన్లను కొనసాగించాలని కోర్టు ఆదేశాలు ఇచ్చిన గత ప్రభుత్వం పట్టించుకోలేదని వారు అన్నారు. గ్రీవెన్స్ లో జవహర్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లగా జవహర్ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో తమ సమస్య పరిష్కారం అయినట్లు వారు తెలిపారు. సమస్య సత్వర పరిష్కారానికి కృషి చేసిన జవహర్ కు వారు నేడు కృతజ్ఞతలు తెలిపారు.కృతజ్ఞతలు తెలిపిన వారిలో కొడమంచిలి రవి, ఎం బాబ్జి, ఎం సురేష్, ఎం రవి కిరణ్ తదితరులు ఉన్నారు

అర్జీలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారునికి పూర్తి స్థాయిలో పరిష్కారం చేయాలని ఆర్డీఓ కృష్ణనాయక్ సూచించారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" వేదిక లో వచ్చిన అర్జీలను డివిజన్ స్థాయి అధికారులతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ ప్రజల నుంచి 5 అర్జీలను స్వీకరించామన్నారు. ప్రతి అర్జీని నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించి దరఖాస్తుదారునికి న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వరుపుల సుబ్బారావుకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వరుపుల సుబ్బారావు జన్మదిన వేడుకలు ఏలేశ్వరం మండలం లింగంపర్తిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ధర్మవరం చెందిన మాజీ డిసిసిబి డైరెక్టర్, నియోజకవర్గ వైసిపి నేత ముదునూరి మురళీ కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఆయన స్వగ్రామం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీగా వెళ్లి మాజీ ఎమ్మెల్యే సుబ్బారావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనకి శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి, భారీ కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ ఆయన రెండు సార్లు ఎమ్మెల్యేగా, డిసిసిబి చైర్మన్‌గా పని చేసి వివిధ పదవులు చేపట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ప్రజా నాయకుడు సుబ్బారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సీతారామరాజు, కోలా తాతబాబు, చేకూరి రాంబాబు, జువ్వల దొరబాబు, దొడ్డిపట్ల కృష్ణ, బాబ్జి, బొల్లు నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

ఉచిత బస్సు హామీని వెంటనే అమలు చేయాలి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ, జిల్లా మహిళా కాంగ్రెస్ విభాగం, నగర కాంగ్రెస్ కమిటీ సంయుక్తంగా డిమాండ్ చేసింది. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి పిలుపు మేరకు సోమవారం స్థానిక ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ప్రాంగణంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ టీకే విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇంటింటికి డప్పు కొట్టి సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని నమ్మబలికి తీరా అందులో ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. సూపర్ సిక్స్ మోసమని ధ్వజమెత్తారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతి నియోజకవర్గం నుంచి వెయ్యి పోస్టు కార్డుల ఉద్యమానికి శ్రీకారం చుడతామని వెల్లడించారు. పీసీసీ అధికార ప్రతినిధి అమర్ జహ బేగ్ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి మద్యం పై చూపే మక్కువను మహిళల ఉచిత బస్సు సౌకర్యంపై చూపడం లేదని ఆక్షేపించారు. ఉచిత ఇసుక అని ప్రకటించిన కూటమి ప్రభుత్వం వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని అమలు చేసి తన హామీని నిలబెట్టు కోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలేపల్లి మురళి మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం హామీలు ఇవ్వడం తప్ప హామీలు నెరవేర్చడానికి జంకుతుందని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఉచిత బస్సు హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అమలు చేసిం దని అన్నారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు పల్లె వెలుగు బస్సులను కొంత సేపు ఆపు చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రటరీ అరుణకుమారి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మోత శారద, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బాలే పల్లి మురళీధర్, డాక్టర్ వడయార్, పట్నాల శ్రీనివాస్, డాక్టర్ వై. శ్రీనివాస్, బిల్డర్ చిన్న, చింతాడ వెంకటేశ్వరరావు, చంద్రరావు, సత్యనారాయణ, నటరాజు, పుల్లా రావు, శ్రీను, కొండా శ్రీను, మహిళలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదుపై అవగాహన

విశాలాంధ్ర - కొవ్వూరు : ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు నమోదుపై కొవ్వూరు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి నాయకులకు అవగాహన కార్యక్రమం సోమవారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. పట్టభద్రులు అందరూ విధిగా ఓటర్ గా నమోదు అవ్వడమే కాకుండా ఉభయ గోదావరి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసేలా ఎన్డీఏ నేతల కృషి చేయాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సూచించారు.ఎమ్మెల్సీ ఓటు ఒక్క ప్రాధాన్యతను, ఎమ్మెల్సీ ఓటు వల్ల కలిగే ప్రయోజనాలను ఓటును ఆన్లైన్ మరి ఆఫ్లైన్ ద్వారా ఎలా చేయించుకోవాలనే ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మెల్సీ చిరంజీవి తెలిపారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓటుకు సంబంధించిన అప్లికేషన్లన్నీ తెలుగుదేశం పార్టీలో ఉన్నాయని, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మీ ప్రాంతంలో ఉన్న డిగ్రీ పూర్తయిన అభ్యర్థులందరినీ పార్టీ ఆఫీసుకు తీసుకువచ్చి అప్లికేషన్లు ఫిల్ చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ చిరంజీవి పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ గొర్రెల శ్రీధర్, ద్విసభ్యయ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, కొవ్వూరు మండల పరిషత్ ప్రెసిడెంట్ కాకర్ల నారాయుడు,కొవ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాయన రామకృష్ణ, కొవ్వూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వట్టికూటి వెంకటేశ్వరరావు,కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివ రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని పసలపూడి హరిబాబు కళాధర్ చక్రవర్తి,బల్లిన నాగేంద్ర , నియోజకవర్గ జనసేన ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే టివి రామారావు, ముత్యాలరావు పాల్గొన్నారు.

ఆర్టీసీలో అప్రెంటిస్‌కు దరఖాస్తులు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం గ్రామీణం : ఆర్టీసీలో డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్ ట్రేడ్లలో అప్రెంటిస్ప్ కోసం ఐటీఐ పాసైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తూర్పు గోదావరి జిల్లా డిపిటీవో కె.షర్మిల అశోక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిపిటీవో మాట్లాడుతూ ఐటిఐ లో ఉత్తీర్ణత సాధించిన వారి కోసం ఎన్ఏపి స్కీంలో భాగంగా రాజమహేంద్రవరం పరిధిలో ఉన్న డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్ పోస్టులకు సంబంధించి ఈనెల 31వ తేదీలోగా అభ్యర్థులు *www. apprenticeshipindia.gov.in* వెబ్ సైట్ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. తదుపరి తేదీలలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను , తెలియపరచిన ట్రేడుల్లో కాకుండా ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు పరిగణనలోకి తీసుకోవడం జరగదు అని స్పష్టం చేశారు.తూర్పు గోదావరి జిల్లా అభ్యర్థులు కోసం విజయనగరంలోనీ.వి.టి. అగ్రహారం, జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాల నందు నవంబర్ 8వ తేదీ ఉదయం పది గంటలకు జరగనున్న సర్టిఫికెట్లు పరిశీలనకు తమ తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ పట్టుకొని హాజరు కావాలని సూచించారు. ఒరిజినల్ సర్టిఫికెట్లు తో పాటుగా ఒక జత నకలు కూడా అందించాలని చెప్పారు.తమ వెంట రిజిస్ట్రేషన్ ఫారం, పదో తరగతి, ఐటి ఐ మార్కులు లిస్టు,కుల ధృవీకరణ పత్రం(ఎస్సీ, ఎస్టి,బీసీ అభ్యర్థులకి మాత్రమే),మండల కార్యాలయము నుండి పొందిన నివాస ధృవీకరణ పత్రము,బయో డేటా ఫారం,ఎక్స్ సర్వీస్ మ్యాన్ ఉన్నట్లైతే తండ్రి ధృవీకరణ, పోస్టల్ చిరునామా అందించాలని కోరారు. అలాగే ఒక జిల్లాలో సంబంధిత ట్రేడ్ నందు ఖాళీలు లేని యెడల, వేరే జిల్లాలలో పని చేయుటకు అంగీకార పత్రమును సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ టైంలో ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. సర్టిఫికేట్స్ వెరిఫికేషన్ సమయం లో రూ. 118/– చెల్లించి తగు రశీదు పొంది దరఖాస్తుతో జతపరచి జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీ కార్యాలయం నందు అందజేయాలని చెప్పారు.ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన (వెరిఫికేషన్) నిమిత్తం నవంబరు 8న ఉదయం 10 గంటలకు విజయనగరం జిల్లా వి.టి. అగ్రహారంలోని ఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాలకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. ఇతర వివరాలు, సందేహాల నివృత్తి కోసం 08922-294906 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

పరిష్కార వేదికకు మూడు దరఖాస్తులు

విశాలాంధ్ర - గండేపల్లి : స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఎమ్మార్వో ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 11 మంది శాఖల అధికారులు హాజరయ్యారని, మూడు దరఖాస్తులు అందాయని ఎంపీడీవో నాతి బుజ్జి తెలిపారు. లేట్ డెత్ సర్టిఫికేట్ కొరకు ఒకటి, పెన్షన్ కొరకు ఒకటి, డ్రైయినేజీ సమస్యపై ఒకటి మొత్తం మూడు దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, పంచాయతీ రాజ్, విద్య, డిఆర్డీఏ, ఉపాధి హామీ, వ్యవసాయం, హెల్త్, హౌసింగ్, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

కస్తూరిది హత్యా.. ఆత్మహత్యా...?

విశాలాంధ్ర - కడియం : ఒరిస్సాలో పర్లాకిమిడి ప్రాంతానికి చెందిన రౌతు పాపారావు కుటుంబం మూడున్నర దశాబ్దాల క్రితం నర్సరీ కూలీలుగా కడియం మండలం, బుర్రిలంక గ్రామంలో స్థిరపడ్డారు. పర్లాకిమిడికి చెందిన కస్తూరి అనే ఆమెతో రెండున్నర దశాబ్దాల క్రితం పాపారావుకి వివాహమైంది. భార్యాభర్తలు ఇరువురు ఒకరికి ఒకరు తోడుగా, నర్సరీ కూలీలుగా పని చేసుకుంటూ కుటుంబాన్ని నడుపుకుంటున్నారు. స్థానికులకు చిన్నచిన్న పనులు చేసి పెడుతూ వివాదరహితులుగా పేరు పొందారు. కస్తూరికి వయసు పైబడిన అత్త, తన సొంత పనులు కూడా చేసుకోలేని వయసుకు వచ్చిన వికలాంగురాలైన కూతురు, చదువుకునే కొడుకు, భర్తలతో జీవిస్తుంది. ఆమె పనిమీద వేరే ఏదైనా ప్రాంతానికి వెళ్లినా, నర్సరీ పనికి వెళ్లి నా, ఎట్టి పరిస్థితుల్లోనూ సాయంత్రం సమ యానికి ఇంటికి వచ్చి కూతురి ఆలనా పాలన చూసుకునేది. ఈనెల 15వ తేదీ ఉద యం డ్వాక్రా పని చూసుకుని, మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో నర్సరీ పనికి వెళ్ళిం ది, కానీ సాయంత్రమైనా తిరిగి రాలేదు, సరి కదా ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. ఏమైందోనన్న భయంతో రాత్రంతా కుటుంబ సభ్యులు ఆమె పని చేసే ప్రాంతాన్ని వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. 16 వ తేదీ ఉదయం కడియం పోలీస్ స్టేషన్ లో పాపారావు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు పై స్పందించిన పోలీసు వారు కుటుంబ సభ్యు లతో కలిసి సమీప నర్సరీలను జల్లెడ పట్టారు. అయినా ఆమె జాడ తెలియలేదు. 17వ తేదీ ఆలమూరు మండలం చొప్పెల్ల ప్రధాన కాలువ లాకుల వద్ద గుర్తు తెలియని మహిళ మృతదేహం ఉందన్న సమాచారం అందుకున్న పోలీసువారు, సమాచారాన్ని పాపారావు కుటుంబానికి తెలియజేశారు. అతని కుటుంబం ఆమెకున్న చెవి పోగులు, ముక్కు పుడక తో మృతదేహం ఆమెదేనని నిర్ధారించారు. అదే రోజు సాయంత్రం పోస్టుమార్టం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. 18 వ తేదీ సాయంత్రం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని ధవలేశ్వరంలోని స్మశాన వాటికలో దహన సంస్కారాలు నిర్వహించారు. 20 వ తేదీ ఆదివారం కస్తూరికి సంబంధించిన నల్లపూసలతాడు, చేతి రుమాలు, గాజులు తదితర వస్తువులు పరిసర ప్రాంతాల్లో దొరికినట్లు సమాచారం. అయితే కుటుంబ సభ్యులు అనుమానాలు, గ్రామస్తుల ఆరోపణలు ప్రకారం ఆమె కాలువలో పడి ఆత్మహత్య చేసుకునే అంత పిరికి వ్యక్తి కాదని, పైగా ఆమెకు ఈతలో ప్రావీణ్యం ఉందని, ఎవరో కొందరు వ్యక్తులు హత్య చేసి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆమె కుటుంబ సభ్యులు స్థానిక పెద్దలను కలిసి మాకు తీరని అన్యాయం జరిగిందని, న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. దశాబ్దాల క్రితం జీవనోపాధి కోసం వలస వచ్చిన మాకు బాసటగా నిలవాలని, పలువురు గ్రామ పెద్దలను అభ్యర్థిస్తున్నారు.

ఒక గ్రామంలో ఒకే సచివాలయం

డిమాండ్ చేస్తూ కలెక్టర్‌కు సర్పంచ్‌ల వినతి

విశాలాంధ్ర - అమలాపురం : రాష్ట్ర సర్పంచుల సమైక్య ఆదేశాల మేరకు అంబేద్కర్ కోనసీమ జిల్లా సర్పంచుల సమైక్య ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ మహేష్ కుమార్‌కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు డిమాండ్ చేస్తూ గ్రామంలో ఒక సచివాలయం ఉండే విధం గా. ఉద్యోగులు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పనిచేయాలని. ఉద్యోగులకు జీతం ఇచ్చేది ఒకరు. వారిని పనులు చేయమని ఆదేశించేది మరొకరు. హాజరు చూసేది ఒకరు. గ్రామంలో సచివాల యాలు ఎక్కువగా ఉండటంతో ఉద్యోగులు నియా మకం వారికి పని లేకుండా పోయింది. దీంతో ఎవరి ఆదేశాలు పని చేయాలన్న దానిపై ఉద్యోగులలో సందిగ్ధత నెలకొన్నదనీ. ఇదంతా రాజ్యాంగ విరుద్ధమని సర్పంచులు పేర్కొన్నారు. ఈ విష యాన్ని ఇప్పటికే తమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యా ణ్‌కు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వై రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో తెలియజేశామని అన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో కోనసీమ జిల్లా సర్పంచుల సమైక్య అధ్యక్షులు నాగబత్తుల శాంతకుమారి సుబ్బారావు. పి గన్నవరం నియోజకవర్గ సర్పంచుల సమైక్య అధ్యక్షులు అడబాల తాతకాపు పెద్దిరెడ్డి రామచంద్రరావు, కరాటం ప్రసన్న ప్రవీణ్, పెను మాల సునీత ఏడుకొండలు, జాలెం రమణ కుమారి, జె సావిత్రి, గంగుమల్ల ఏసుబాబు, సలాది బుచ్చిరాజు, పందిరి విజయ శ్రీను, గుత్తుల చిరంజీవి పాల్గొన్నారు.

వలంటీర్ దుర్గా ప్రసాద్ హత్య కేసు పై

మంత్రి వాసం శెట్టి సుభాష్ కీలక వ్యాఖ్యలు

విశాలాంధ్ర - కాకినాడ : బిఆర్ అంబే ద్కర్ కోనసీమ జిల్లా మాజీ మంత్రి పినిపేవిస్ రూట్ కుమారుడు శ్రీకాంత్ దుర్గ ప్రసాద్ హత్య కేసులో ప్రధాన నిందితుడు మధురైలో అరెస్ట్ చేసిన పోలీసులు మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ తన మంత్రి పదవిని అడ్డం పెట్టుకుని దుర్గా ప్రసాద్ మర్డర్ కేసును ముందుకు వెళ్ల నీయలేదని మంత్రి వాసంశెట్టి శుభాష్ అన్నారు. రామచంద్రాపురం క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ హత్యకు గురైన దుర్గా ప్రసాద్ భార్య తన వద్దకు వచ్చి తనకు ఈ కేసులో న్యాయం చేయమని కోరితే తాను డిజిపి, ఐజిలకు పిర్యాదు చేశానని, ఇప్పుడు మాజీ మంత్రి విశ్వ రూప్ దుర్గా ప్రసాద్ మార్డర్ కేసులో తన కుమారుడు శ్రీకాంత్ నిర్దోషి, కోనసీమ అల్లర్ల కేసులో నేను ఏ1 అనడం వైసిపీ వాళ్లకు మెదడు సర్గిగ్గా పని చేయడం లేదనడానికి నిదర్శనం అని అన్నారు. కోనసీమ అల్లర్ల కేసులో తాను 36 వ్యక్తిని అని, అది కూడా అప్పటి వైసీపీ ప్రభుత్వం తన పై కేసును కూడా కొట్టి వేసిందని గుర్తు చేసిన మంత్రి సుభాష్. హతుడు, మాజీ మంత్రి విశ్వ రూప్ తనయుడు శ్రీకాంత్‌కు ప్రధాన అనుచరుడు అందువల్లనే దుర్గా ప్రసాద్ కుమారుడికి శ్రీకాంత్ పేరు కూడా పెట్టారు. మర్డర్ అయిన వెంటనే శ్రీకాంత్ బాధితరాలుకి రూ.లక్ష ఇచ్చాడు. విశ్వరూప్ బాధితరాలు ఇంటికి వెళ్లి రెండు ఎకరాలు స్థలం ఇస్తాను కేసును విత్ డ్రా చేసుకోమన్నారు. కేసు విచారణలో అన్నీ విషయాలు, బయటకు వస్తాయి. ఈ కేసులో ఇద్దరు రౌడీ షీటర్ల ప్రమే యం కూడా ఉంది. చట్టం తన పని తాను చేసుకుపోతుంది అని అన్నారు.

మున్సిపల్ సమస్యలపై 25న జిల్లా జనరల్ బాడీ సమావేశం

ఏఐటీయూసీ నేత తాటిపాక మధు

విశాలాంధ్ర - రాజమండ్రి : జిల్లాలో అపస్తృతింగా ఉన్న మున్సిపల్ సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 25న రాజమండ్రి తాడితోట అంబల్ల సూర్యారావు భవన్‌లో జరిగే ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా జన రల్ బాడీను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాటి పాక మధు పిలుపునిచ్చారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక సీతంపేట మస్టర్ కార్మికుల సమావేశము లో మధు మాట్లాడుతూ రాజమండ్రి లో జనాభ ప్రాతిపదికన కార్మికుల సిబ్బందీని పెంచాలని మధు డిమాండ్ చేసారు ఆప్కోస్‌ను రద్దు చేయాలని మున్సిపల్ వారసత్వాన్ని కాపాడాలని ఆయన కోరారు. అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులు ను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. 25 న జరిగే జనరల్ బాడీ సమావేశం కు ముఖ్య అతిథిగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి సుబ్బరాయుడు హాజవుతున్నారని వక్తులగా ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కె రాంబాబు, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు రేఖ భాస్కర్ రావు లు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు రెడ్డి రమణ , దుర్గమ్మ పోలేరమ్మ , గిరి, మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కాకినాడ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో సోమవారం అలుమ్ని ఆడిటోరియంలో జెఎన్‌టియుకె స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ, అసోసియేషన్ ఆఫ్ ఫుడ్ సైంటిస్ట్స్, టెక్నాలజిస్ట్స్ ఇండియా (ఏఎఫ్ఎస్‌టిఐ) కాకినాడ ఛాప్టర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో 'మెరుగైన జీవితం, మంచి భవిష్యత్తు కోసం ఆహార హక్కు' అనే నినాదంతో ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ కెవిఎస్‌జి మురళీ కృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా విశిష్ట అతిథిగా విశాఖపట్నంలోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ (సిఐఎఫ్‌టి) ఎమిరిటస్ సైంటిస్ట్ డా ఎం ముక్తేశ్వర్ ప్రసాద్, గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ కెవి రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ వి రవీంద్రనాథ్‌లు వేదికనలంకరించారు. జెఎన్‌టియుకె స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డా ఎం రమేష్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి స్వాగతం పలుకగా అతిథులు జ్యోతి ప్రజ్వలన గావించారు. ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ కెవిఎస్‌జి మురళీకృష్ణ మాట్లాడుతూ మానవ జీవితంలో ఆహారం అనేది అత్యంత అవసరమైనది, ఆహారంతోనే జీవన మనుగడ సాగుతుందన్నారు. ఫుడ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, ఆహార పదార్థాల ఉత్పత్తుల కోసం నూతన ఆవిష్కరణలపై పరిశోధనలు చేయాలని సూచించారు. మొక్కల ద్వారా మరిన్ని ఆహార ఉత్పత్తులను తయారు చేసేలా కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. . సిఐఎఫ్‌టి ఎమిరిటస్ సైంటిస్ట్ డా ఎం ముక్తేశ్వర్ ప్రసాద్, రెక్టార్ ప్రొ కెవి రమణ , ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ వి రవీంద్రనాథ్ స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగంలో ఇవే కాకుండా ఆహార పరిశ్రమలు, ఆహార తయారీ విభాగాలలో పనిచేసే వారికి ఎఫ్ఎస్ఎస్ఏఐలోని ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్, సర్టిఫికేషన్ ట్రైనింగ్ పార్ట్నర్ డా రమేష్ మాలోతు రాష్ట్రంలో ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అతిథులు బహుమతులను అందజేశారు. ఎఎఫ్ఎస్‌టిఐ కాకినాడ ఛాప్టర్ సెక్రెటరీ ఎం చంద్రిక కార్యక్రమానికి వందన సమర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియుకె ఐక్యూఏసి ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొ ఎంహెచ్ ఎం కృష్ణప్రసాద్, అధ్యాపకులు, జెఎన్‌టియుకె , అనుబంధ కళాశాలలు, ప్రభుత్వ కళాశాలలు, రాజమహేంద్రవరంలోని ఆదికవి నన్నయ యూనివర్శిటీల నుండి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు

మంచినీటి ప్రాజెక్టు నుంచి పసరు నీరు

విశాలాంధ్ర - ఉంగుటూరు: నాచుగుంట గ్రామంలో ఉన్న మంచి నీరు ప్రాజెక్టు పథకం మీరు పసరుగా ఉండటం తో ప్రజలు ఆందోళన చెందు తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఈ పథకం ద్వారా ప్రజలకు సురక్షిత మంచినీరు అందించాలని కోట్లాది నిధుల తో ప్రాజెక్టు నిర్మించారు. ఈ పథకం ద్వారా నాచుగుంట, బాదంపూడి, వెల్లమిల్లి గ్రామాలకు పైపు లైను ద్వారా సురక్షితం మంచినీరు సరఫరా అయ్యేది. ఈ పథకం ద్వారా పసరు నీరు రావటంతో ఆయా గ్రామ ప్రజలు ఆందోళన చెందారు.దీంతో ఆ మంచినీటి ప్రాజెక్టుకు సంబంధించి కాంట్రాక్టర్ దారుడు సుమారు 20 రోజుల నుంచి తాగునీరు నిలుపుదల చేశారు. ఈ ప్రాజెక్టుకి సంబంధించి ఫిల్టర్ బెడ్స్ తో పాటు పలు సమస్యలు ఉన్నాయని అధికారులు అంటున్నారు.అలాగే మంచినీటి ట్యాంకు సంబంధించి క్లోరినేషన్ చేయటం లేదని విమర్శనం ఉంది. ఇది కాంట్రాక్టర్ పరిధిలో ఉండటంతో సర్గిగ్గా పట్టించు కోవటం లేదని ప్రజలు అంటున్నారు. దీనికి సంబంధించి ఆర్డబ్ల్యుఎస్ సంబంధించి సిబ్బంది దృష్టికి తీసుకెళ్లగా పసరు నీరు రావటం వాస్తవమేనని ఒప్పుకున్నారు. కాంట్రాక్టర్ దారున్ని మారుస్తున్నట్లు అధికారి అంటున్నారు. మంచినీటి ప్రాజెక్టు నిలుపుదల చేశామని ఆ అధికారి చెప్పారు. మంచినీరు ప్రాజెక్టు నిలుపుదల చేసిన మూడు గ్రామాలలో రక్షిత మంచినీరు ట్యాంకులు బోర్లు ఉన్నాయన్నారు. వారికి ఆయా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో సురక్షిత మంచినీటి సరఫరా చేస్తున్నామని అధికారులు అన్నారు. కొత్త కాంట్రాక్టర్ ద్వారా మంచినీటి ప్రాజెక్టు పనులు జరిగి ఆయా గ్రామాలకు సురక్షిత మంచినీరు అందిస్తామని అధికారులు అంటున్నారు.

ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత పటిష్టం

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు : ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారద ర్శకత, నిత్యవసర వస్తువులు కార్డుదారులకు సక్రమంగా పంపిణీ జరిగే విధంగా పటిష్ట నిఘా ఏర్పాటు చేయు లక్ష్యంతో కలెక్టరేట్ లో పిడిఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తెలిపారు. జిల్లాలో గల ఎం ఎల్ ఎస్ పాయింట్స్, చౌక దుకాణాలు, ఎం డి యు ఆపరేటర్ల పనితీరు పై పౌర సరఫరాల శాఖ రెవెన్యూ అధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుగుతుందన్నారు. జిల్లాలో ఆరు ఎమ్ఎల్ఎస్ పాయింట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందజేయు నిత్యవసర సరుకుల నిల్వ, పంపిణీను సదరు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షిస్తామన్నారు. పౌరసరఫరాల నిల్వ, పంపిణీలో ఎటువంటి అవకతవ కలు జరగకుండా నియంత్రిస్తామని, ఈ విషయంలో ఏమైనా ఆటంకం జరిగి నట్లు సమాచారం వచ్చిన ఎటువంటి వారిని ఉపేక్షించేది లేదని అన్నారు. బియ్యంలో విటమిన్ బి12, పోలిక్ యాసిడ్, ఇతర క్యాల రీస్ కలిగి ఉన్నా యన్నారు. చాలామంది కార్డుదారులు వీటి విలువ తెలి యక బహిరంగ మార్కెట్లలో తక్కువ ధరకు అమ్ముట వలన వారికే కాకుండా ప్రభుత్వానికి కూడా నష్టం వాటిల్లుతుందన్నారు. ఎక్కడైనా డీలర్లు , ఎండియు ఆపరేటర్ ద్వారా తక్కువ తూకం లేదా నాణ్యత లేకపోయినా, సక్రమంగా పంపిణీ జరుగక అసౌకర్యం కలిగించినట్లయితే వారిపై చర్యలు తీసుకొంటామని అన్నారు.

మిలటరీ ఉద్యోగి హఠాన్మరణం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : భారతదేశ రక్షణ కోసం మిలటరీలో హవాల్దార్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ, విధులకు సెలవు పెట్టి మరల తిరిగి విధులలో చేరేందుకు వెళుతున్న కొయ్యల గూడెం గ్రామ వాసి రావిపాటి ప్రవీణ్ కుమార్ (40) గుండెపోటుతో మరణించడంతో కొయ్యలగూడెం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. వార్తాపత్రిక మాజీ విలేఖరి మురళి కుమారుడు ప్రవీణ్‌కుమార్, హవాల్దార్‌గా ఆర్మీలో విధులు నిర్వహిస్తూ స్వగ్రామమైన కొయ్యలగూడెం గ్రామం నుండి రాజస్థాన్ వెళుతుండగా ఈనెల 20వ తేదీ రాత్రి విశాఖపట్నం రైల్వే స్టేషన్ లో గుండెపోటుకు గురై మరణించాడు. ప్రవీణ్ కుమార్ కు భార్య, ఒక కుమార్తె ఉన్నారు. ప్రవీణ్ కుమార్ మరణ వార్త వినగానే ఆర్మీ సుబేదారు వి. కిరణ్ కుమార్, రాజస్థాన్ నుంచి విశాఖపట్నం చేరుకొని ప్రవీణ్ కుమార్ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అనంతరం స్వగ్రామమైన కొయ్యలగూడెం ప్రవీణ్ కుమార్ భౌతికకాయాన్ని తీసుకువచ్చారు. ప్రవీణ్ కుమార్ యూనిట్‌కి చెందిన ఆర్మీ అధికారులు సుబేదర్ వి. కిరణ్ కుమార్, సి ఎఫ్ ఎన్ లక్ష్మీకాంత్, జిల్లా కేంద్రమైన ఏలూరుకు చెందిన 19 వ ఎన్.సి.సి. అధికారులు నాయబ్ సుబేదార్, డిబి లింబు, హవల్దార్ రామకోటి హాజరయ్యారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారి ప్రసాదరావు, జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి అద్దయ్య, తాసిల్దార్ చల్లన్న దొర, పరింపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ విజయకుమారి, వీఆర్వో వెంకటేశ్వర్లు, మాజీ సైనికులు నాగేశ్వరరావు, హవల్దార్ కెప్టెన్ టి. సత్యం, హెచ్ ఏ వి డి.సత్యనారాయణ, ఎస్. జి .టి .రాంబాబు, సిపాయి ఎం. రాజు, నాయక్ బి .సుబ్బారావు, పోలీస్ సిబ్బంది, మాజీ సైనికులు హాజరై నివాళులు అర్పించారు.

హైవే సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం అరటి మార్కెట్ వద్ద చిరు వ్యాపారులను ఇబ్బందులు పెడుతున్నారని తమ గోడును విన్నవించుకుంటున్న బాధితులపై హైవే సిబ్బంది దురుసుగా మాట్లాడటంతో ఎమ్మెల్యే కలుగజేసుకుని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు ప్రజా సేవకులని వారి సమస్యను పరిష్కరించాలే తప్ప వారిపై దురుసుగా ప్రవర్తించడం తగదని హైవే సిబ్బందిని ఎమ్మెల్యే సత్యానందరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల పట్టాభిరామయ్య, అయినవిల్లి సత్తిబాబుగౌడ్, కాస సాగర్, మైగపుల గురవయ్య నాయుడు, గొడవర్తి బాబీ, తాడి శ్రీనివాస్ రెడ్డి, నల్లబాబు పాల్గొన్నారు.

వైభవంగా సత్తెమ్మ విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని రామవరం గ్రామ పరిధిలో 16వ నెంబరు జాతీయ రహదారి ప్రక్కన వెలసిన శ్రీ సత్తెమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ సోమవారం వైభవంగా జరిగింది. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ నేపథ్యంలో రాజుపాలెం సిద్ధాంతి తేజోమూర్తుల జగదీశ్వరరావు, మర్రిపాక పురోహితులు ముత్య వేణుగోపాలకృష్ణ అధ్వర్యంలో మూడు రోజులు పూజలు నిర్వహించారు. హోమాలు, పూజలు అనంతరం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మూడు రోజులు భక్తులు సహకారంతో అన్న సంతర్పణ చేశారు.

రాయితీపై శనగ విత్తనాలు

విశాలాంధ్ర - రంగంపేట : రాయితీపై శనగ విత్తనాలను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రైతులకు అందించారు. సోమవారం రంగంపేట మండలం కోటపాడులో రాయితీపై శనగ విత్తనాలను ఎమ్మెల్యే నల్లమిల్లి అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డుకి ఇరువైపులా జంగిల్ తొలగింపు

విశాలాంధ్ర - కరప : కరప మండలం గొడ్డెట్టిపాలెంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో రోడ్డుకి ఇరువైపులా ఉండే జంగిల్స్ తొలగించుట జరిగిందని గ్రామసర్పంచ్ గోన అనూష ఆంజనేయులు తెలిపారు. గ్రామంలో వర్షాకాలంలో రోడ్డుకు ఇరువైపులా జంగిల్స్ పెద్ద ఎత్తున పెరిగి రాకపోకలు సాగించే ప్రయాణికులకు ప్రమాదకరంగా మారడంతో జంగిల్ తొలగింపు చర్యలు తీసుకున్నారు. గోన అంజి, నక్క బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - కోరుకొండ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమాన్ని కోరుకొండ మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా దోసకాయలపల్లి, గాదాల, మధురపూడి, జగన్నాథపురం, బుచ్చింపేట,తదితర గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవ శకానికి నాంది పలుకుతూ గ్రామాలు అభివృద్ధికి ఎన్డీఏ కూటమి హయాంలో సుపరిపాలన అందించేందుకు శ్రీకారం చుట్టనున్నారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే బత్తులకి ఆయా గ్రామ ప్రజలు హారతులతో స్వాగతిస్తూ బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ బీజేపీ పార్టీ నాయకులతో పాటు ప్రభుత్వ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు
మాజీ ఎమ్మెల్సీ చిక్కాల

విశాలాంధ్ర - కరప : గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని, పల్లెల్లో పండగ వాతావరణాన్ని తీసుకొచ్చేందుకు పల్లె పండగ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని మాజీ ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు పేర్కొన్నారు. కరప మండలం వేలంగి గ్రామంలో సర్పంచ్ నవిలే నీలిమ రాజేష్ అధ్యక్షతన జరిగిన పల్లె పండగ కార్యక్రమంలో చిక్కాల ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశానికి పట్టుకొమ్మలు పల్లెలేనని పల్లెలు సుభిక్షంగా ఉంటే దేశం సుభిక్షంగా ఉంటుందని చిక్కాల రామచంద్రరావు తెలిపారు. అనంతరం సర్పంచ్ నీలిమ రాజేష్ మాట్లాడుతూ వేలంగి గ్రామ అభివృద్ధికి గ్రామ సర్పంచ్‌గా సమన్వయంతో కలిసి పనిచేస్తామని తెలిపారు. మండల పంచాయతీ విస్తరణ అధికారి సలాది శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి వీరభద్రరావు వేలంగి గ్రామానికి రూ.40 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణానికి నిధుల మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో కటకం శెట్టి బాబి, పెంకె శ్రీనివాస్ బాబా, బందారు మురళి, చుండ్రు వెంకన్న రావు, ఎంపీటీసీలు, పంచాయతీ వార్డు మెంబర్లు, జనసేన కార్యకర్తలు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లె పండుగతో గ్రామాల పురోగతి :ఎమ్మెల్యే గోరంట్ల

విశాలాంధ్ర- కడియం : గ్రామాల పురోగతి కోసమే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. పల్లె పండుగ వారోత్సవాలు పురస్కరించుకుని మురమండ, కడియపులంక గ్రామాల్లో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమాలకి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించామని, ప్రణాళిక ప్రకారం గ్రామాలను అభివృద్ధి వైపు తీసుకెళుతున్నామని, ఈరోజు మురమండ గ్రామంలో రూ.13 లక్షలతో రోడ్లు, డ్రైన్లు పనులను కడియపులంక గ్రామంలో రూ.2 కోట్ల 49 లక్షలతో రోడ్లు, డ్రైన్లు పనులను ప్రారంభిస్తున్నామని, ఈరోజు శంకుస్థాపన చేసిన పనులన్నింటినీ వచ్చే సంక్రాంతి పండుగకు పూర్తి చేస్తామని తెలిపారు. కడియం మండలానికి మూలాధారమైన నర్సరీ వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, నర్సరీ రైతులకు సబ్సిడీపై ఇచ్చే అనేక పథకాలను రద్దు చేసిందని మండిపడ్డారు. నర్సరీ రైతులు కొన్ని సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, మొన్న జరిగిన టీడీఎల్పీ సమావేశంలో నర్సరీలకు ఎంతగానో కీలకమైన మట్టిపై భారం తగ్గించాలని ఇసుక విధానం తదితర అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించానని, మట్టిపై రూ. 1000ల తగ్గింపు ఇసుకపై సీనరేజ్ తొలగింపుకు అంగీకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, ప్రత్తిపాటి రామారావు చౌదరి, మజ్జి పద్మావతి, వట్టికూటి దత్తుడు, దేవళ్ళ రాంబాబు, పాఠంశెట్టి రాంజీ, పంతం గణపతి, మార్గాని సత్యనారాయణ, బోడపాటి గోపి, గట్టి సుబ్బారావు, గట్టి నరసయ్య, మల్లు పోలరాజు, గంగుమళ్ళ సత్యనారాయణ, నాగిరెడ్డి రామకృష్ణ, ముమ్మిడి దేవీ నాగేశ్వరరావు, పాతూరి రాజేష్, మర్రెడ్డి రమేష్, జల్లి కృపారావు, ముత్యబత్తుల విజయ, బోడపాటి రాజేశ్వరి, బండి నాగమణి, ఎమ్మార్వో పోసి బాబు, ఎంపీడీవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య పరీక్షా శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో 200 మంది విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా ఆదిరెడ్డి రమేష్ మాట్లాడుతూ 'హర్ష మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల' డాక్టర్స్ డా వివిఎస్‌కె హర్ష , డా వి సౌమ్య యొక్క సహకారంతో ఈ యొక్క ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా ఎమ్ రఘునాథ్, సిహెచ్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులో 16 అర్జీలు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని ఉచ్చిలి గ్రామంలో సోమవారం రోజున రెవెన్యూ సదస్సు నిర్వహించడమైనది సదరు నిర్వహించారు. సదరు గ్రామ సభలో రి సర్వే విషయమై 16 అర్జీలు నమోదు కాగా సదరు అర్జీలను పరిష్కరించుటకు 15 రోజులు నిర్ణీత గడువు నిర్దేశించగసదరు అర్జీలు ది.05.11.2024 నాటికి పరిష్కరించుటకు తగు చర్యలు తీసుకొనబడునని టిఆర్ రాజేశ్వరరావు, తహసీల్దార్ తెలియజేశారు. తహసీల్దార్, ఏఎస్ఓ ఆత్రేయపురం, రెవెన్యూ సిబ్బంది సర్వేయర్లు,అర్జు భవాని, సర్వేర్లు పాల్గొన్నారు.

ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులకు పోలీస్ అమరవీరుల దినోత్సవం ను పురస్కరించుకుని, సోమవారం ఉండ్రాజవరం ఎస్ఐ జి శ్రీనివాసరావు, స్టేషన్ సిబ్బంది, మండలంలోని గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించి, ఉండ్రాజవరం సెంటర్ నుండి హై స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు.

వైభవంగా వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : ఏడు శనివారాల దేవుడిగా భక్తులకు కోరిన కోర్కెలు తీర్చే కోనసీమ తిరుపతి వాడపల్లి వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభ కార్యక్రమంలో సత్యానందరావు దంపతులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), కాయల జగన్నాథం, ఏపుగంటి వెంకటేశ్వరరావు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా స్వామి శేషవాహనోత్సవం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుపతి వాడపల్లిలో వేంచేసియున్న అలివేలు మంగా పద్మావతి, ఆండాళ్ సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. వార్షిక బ్రహ్మోత్సవాలు మొదటి రోజు కావడంతో ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారు జామున సుప్రభాత సేవతో ప్రారంభమైన స్వామి సేవలు అభిషేకానంతరం స్వామి వార్ని భక్తులు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ యన్న ఎస్ చక్రధర్‌రావు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు, వేద పండితులు ఆగమ శాస్త్ర ప్రకారం బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు, ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) వాడపల్లి మాజీ దేవస్థానం చైర్మన్ కరటూరి నరసింహారావు, కాయల జగన్నాథం పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించుకున్న బండారు వీరాభిమాని

విశాలాంధ్ర - ఆలమూరు : రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి వచ్చి కొత్తపేట నియోజకవర్గంలో బండారు సత్యానందరావు ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపడితే ఆలమూరు మండలంలోని జొన్నాడ నుంచి శ్రీశైలం వరకు పాదయాత్రగా వచ్చి మొక్కులు తీర్చుకుంటానని గ్రామానికి చెందిన బండారు వీరాభిమానైన భావన శ్రీనివాస్ ఈనెల 7న పాదయాత్రగా బయలుదేరారు. సుమారు 450 కిలోమీటర్ల మేర 13 రోజులుపాటు సాగిన ఈ పాదయాత్రలో శ్రీనివాస్ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ సోమవారం శ్రీశైలం మల్లికార్జున స్వామివారి ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించి పాదయాత్రను ముగించారు. అభిమాన నాయకుడి పై ఇంతటి అభిమానాన్ని చూపించిన భావన శీనును టిడిపి యువ నాయకులు బండారు సంజీవ్, సలాది నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ : ఆర్డీవో

విశాలాంధ్ర - పెద్దాపురం : పీజీఆర్ఎస్ ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికై ప్రతీవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పెద్దాపురం శ్రీరమణి అన్నారు. వారం వారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా డివిజన్లో ఆయా మండలాల నుంచి ఆరు అర్జీలు అందినట్లు ఆర్డీఓ తెలిపారు. అనంతరం ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో వచ్చే ప్రతీ అర్జీని ఆయా శాఖకు బదిలీ చేసి సమస్యను పరిష్కుంచరిందకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. పీజీఆర్ఎస్ వచ్చే ప్రతీ అర్జీ సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఉద్దేశ్యంతో డివిజన్ స్థాయిలో అన్ని మండల స్థాయిలో శాఖల అధికారులు స్పందనకు హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టామన్నారు. తహసీల్దార్ కార్యాలయాల వద్ద ఆయా శాఖల మండల స్థాయి అధికారులకు అందుబాటులో ఉంటారన్నారు. పీజీఆర్ఎస్ వచ్చే ప్రతీ అర్జీని పరిష్కరించాల్సిన బాధ్యత సంబంధిత శాఖాధికారిపై ఉంటుందన్నారు. రామేశంమెట్టపై గ్రావెల్ అక్రమ తరలింపుపై చర్యలు చేపట్టాలని. తన పిల్లలు ఆస్థిని కాజేశారని. గుడి నిర్మాణంలో అడ్డుకుంటున్న వారిపై చర్యలు చేపట్టాలని తదితర సమస్యలపై 14 ఫిర్యాదులు అందాయన్నారు. ఆయా అర్జీలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు ఆదేశించడం జరిగిందని ఆర్డీఓ శ్రీరమణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావు. డీటీ భానుకుమార్, అడిషనల్ డిఎంఅండ్ హెచ్ డాక్టర్ సరిత, సీడీపీఓ ఉష, గృహ నిర్మాణ శాఖ రవిశంకర్, చప్పిడి రాజు, పాల్గొన్నారు.

రీ సర్వే సదస్సులో 12 అర్జీలు

విశాలాంధ్ర - కరప : కరప మండలం కొంగోడు గ్రామంలో రీ సర్వే భూ సంబంధ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని తహసీల్దార్ సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సర్వేలో 12 మంది రైతులు భూ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ కాకినాడ, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్, మండల సర్వేయర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వో, గ్రామ సర్పంచ్ నక్క బాబులు, నక్క గోవిందు ఆట్ల గోవిందు కోన వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.7 కోట్లతో రోడ్ల అభివృద్ధి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మొగల్తూరు: నరసాపురం నియోజకవర్గంలో రూ.7కోట్లతో అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టడం జరిగిందని నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తెలిపారు. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో రహదారులు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు నిర్వహించామని చెప్పారు. సోమవారం మొగల్తూరు మండలం కాళీపట్నం వెస్ట్, పాతపాడు, జగన్నాథపురం, కొత్తోట, రామన్నపాలెం, పేరుపాలెం గ్రామాలలో పల్లెపండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయాగ్రామాల్లో నూతనంగా ఎంజిఎన్ఆర్జిఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ల సారథ్యంలో గ్రామాలు అభివృద్ధి బాట పట్టాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయంలో గ్రామాల అభివృద్ధి కుంటిపడిందని కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో గ్రామాలు మరింత అభివృద్ధి చెందు తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొల్లాటి గోపి, టిడిపి మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, నాయకులు వలవల నాని, బందెల రవీంద్ర, నిప్పులేటి తారక రామారావు, వట్టిప్రోలు సతీష్, జోగి పండు, సత్తినేని శ్రీనివాస తాతాజీ, వాతాడి ఉమా, ఆయా గ్రామ సర్పం చులు, ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-ఉండి: పాములపర్రు గ్రామంలో పారిశుధ్య నిర్మూలన, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి పనులు శరవేగంగా చేస్తున్నామని గ్రామ సర్పంచ్ కేశన శాంతి కుమారి బలుసులరావు అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు రూ. 10 లక్షల వ్యయంతో 250 మీటర్లు డ్రైనేజీ నిర్మాణానికి సర్పంచ్ కేశన శాంతి కుమారి బలుసులరావు టీడీపీ సీనియర్ నాయకులు తోట శ్రీరాములు, సోమవారం భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాంతికుమారి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి లక్ష్యంగా గ్రామంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు తోట శ్రీరాములు మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు కేసన యాదగిరి, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ వ్ర పెద్ద వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలి: సరిత

విశాలాంధ్ర ఏలూరు: మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఎస్.పి. సరిత సోమవారం ఆశ్రమం మెడికల్ కాలేజీ యాజమాన్యం సహకారంతో ఆశ్రమం ఉమెన్ ఎంపోవర్మెంట్ సెల్ ఆధ్వ ర్యంలో విద్యార్థులకు ఉమెన్ సేఫ్టీ అండ్ సెల్ఫ్ ప్రొటెక్షన్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్.పి సరిత పాల్గొన్నారు. ఆశ్రమం తరపున మెడికల్ డైరెక్టర్ అంజిరెడ్డి, ప్రిన్సిపల్ చేబ్రోలు శ్రీనివాస్, సీఈవో హనుమంతరావు, వైస్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రాజు, సూపరింటెండెంట్ శాంతయ్య,సి ఓ ఓ రాజరాజన్, ఉమెన్స్ సెల్ చైర్ పర్సన్ ఉమారాణి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.పి. సరిత మాట్లాడుతూ మహిళలు తమంతట తాము సురక్షితంగా ఎలా ఉండాలో, చట్టాలు ఏ విధంగా ఉన్నాయో సుదీర్ఘంగా వివరించారు. ఈ సందర్భంగా నర్సింగ్ విద్యార్థులు ప్రస్తుత సమాజంలో ఆడవారి అవగాహనకు సంబంధించిన నాటకాన్ని ప్రదర్శించారు. చివరిగా ఆశ్రమం యాజమాన్యం ఎస్.పి సరితని గౌరవ సత్కారం చేయడంతో కార్యక్రమం ముగిసింది.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

విశాలాంధ్ర ఏలూరు: వాతావరణశాఖ ముందస్తు హెచ్చరిక బులిటన్ మేరకు ఈనెల 24,25,26 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీవర్షాలు కురుస్తాయన్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో భారీ వర్షాలు, తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ నేపథ్యంలో కలెక్టరేట్ లో 24/7 పనిచేసే కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, తుఫాను కారణంగా ఒరిస్సాలో అధికవర్షాలు నమోదవుతాయన్న హెచ్చరికల దృష్ట్యా గోదావరి వరద కూడా వచ్చే అవకాశం ఉంటుందన్న నేపథ్యంలో వివిధ శాఖల అధికారులు, తహశీల్దార్లు మరింత అప్రమత్తంగా ఉండలన్నారు. ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో చెరువులు కూడా నిండుగావున్నాయని, ఈ దృష్ట్యా చెరువుగట్లకు ఎటువంటి ప్రమాదం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవా లన్నారు. సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల నేపధ్యంలో అందుకు సంబంధించి ఓరియంటేషన్ ఇవ్వడం జరుగుతుం దన్నారు. సోమవారం సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్ జారీచేయడం జరిగిందన్నారు. పెండింగ్ లో ఉన్న వాటర్ ట్యాక్స్ వసూళ్లకు ప్రాధాన్యతనివ్వాలన్నారు

డ్రంక్ అండ్ డ్రైవ్లో కేసులో జరిమానా, జైలు శిక్ష

విశాలాంధ్ర - జగ్గంపేట, కిర్లంపూడి : గత వారం రోజులుగా కిర్లంపూడి, గండేపల్లి, జగ్గంపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ 6 గురుకి జరిమానా, 7 గురుకి జైలు శిక్ష విధించి నట్లు జగ్గంపేట సీఐ వైఆర్కె శ్రీనివాస్ తెలిపారు. గత వారం రోజుల వ్యవధిలో మూడు మండలాల్లో 17 మంది పట్టుబ డ్డారని, వారిపై కేసులు నమోదు చేసి పెద్దాపురం కోర్టులో హాజరుపర్చగా మేజిస్ట్రేట్ జి కృష్ణ శేషచార్య ఆరుగురుకి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున 60 వేలు జరిమానా విధించారన్నారు. అలాగే మరో 7 గురుకి రెండు రోజుల పాటు జైలు శిక్ష విధించి నట్లు సీఐ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

అక్రమ మైనింగ్ తవ్వకాలు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరం పాలెం, రామేశంపేట, గుల్లమెట్ట అక్రమార్కులకు అడ్డాగా మారింది. యదేచ్ఛగా మైనింగ్ (గ్రావెల్) తవ్వకాలు జరుపుతున్నారు. ఏ అనుమ తులు లేకుండా ఎవరికి వారు తవ్వుకుని సొమ్ములు చేసుకుం టున్నారు. సోమవారం గుట్టు చప్పుడు లేకుండా తవ్వకాలు జరపడంతో అది గమనించిన గ్రామస్తులు విజిలెన్స్, మైనింగ్, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అధికారులు దాడులు జరిపారు. ఘటన స్థలం వద్ద రెండు ప్రొక్లేన్లను, ఒక లారీ సీజ్ చేయడం జరిగిందని మండల డిప్యూటీ తహసీల్దారు దివ్యభారతి తెలిపారు. అనంతరం గండేపల్లి పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వడంతో వారిని అదుపులోకి తీసుకున్నట్లు గండేపల్లి ఎస్ఐ శివ నాగబాబు తెలిపారు. ఈ సంద ర్భంగా అధికారులు మాట్లాడుతూ భవిష్యత్తులో ఎటువంటి మైనింగ్ తవ్వకాలు జరపకుండా తగు చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది, మైనింగ్ మరియు విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.